neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 21 సోమవారం సెప్టెంబర్ 2026 సంపుటి : 22 సంచిక :287 పేజీలు 12 వెల : 5/-


## కేటీఆర్ సెటైర్లు

'రేవంత్‌రెడ్డీ గుర్తుపెట్టుకో.. జూరాల ఆయకట్టు కింద ఒక్క ఎకరా ఎండినా మీ ప్రభుత్వాన్ని వదిలిపెట్టేది లేదని, పరిణామాలు తీవ్రంగా ఉంటాయి' అని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. అవసరమనుకుంటే జూరాల నుంచి చివరి ఆయకట్టు వరకు ఉద్యమిస్తామని, రైతుల పక్షాన నిలబడుతామని తేల్చిచెప్పారు. నీళ్లు ఉన్నా, రైతుల కోసం వదిలిపెట్టాలనే సోయి ముఖ్యమంత్రికి లేదని విమర్శిలమూరు బిడ్డ అని చెప్పుకొనే రేవంత్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్‌రెడ్డి నల్లమల పులి కాదని, చంద్రబాబు ముందు పిల్లి అని, అందుకే కృష్ణా జలాలను ఆంధ్రాకు వదిలి పెడుతున్నాడని మండిపడ్డారు శ్రీశైలం కానీ పాలమూరుకు మాత్రం నీళ్లు ఇవ్వడం లేదని విమర్శించారు. ...మిగతా 2 లో...



### మన లెక్కలు తీస్తే ఎట్ల?.. మంత్రులు, ఎమ్మెల్యేల్లో

# మొదలైన గుబులు..!

'చెరపకురా చెడేవు..' కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ఇప్పుడు ఈ సామెతను గుర్తు చేసుకుంటున్నారు. కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంపై తప్పుడు ఆరోపణలతో బట్టకాల్చి మీదేసే వ్యవహారం వారిలో ఆందోళన కలిగిస్తున్నది. రెండు రోజుల క్రితం పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు సీఎంతో భేటీ అయ్యి, ఈ వ్యవహారంపై సుదీర్ఘంగా చర్చించినట్టు విశ్వసనీయంగా తెలిసింది.

“ఇప్పుడు కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంపై, కేటీఆర్, హరీశ్‌రావుపై, వారి కుటుంబంపై భూముల విషయంలో చేస్తున్న రాజకీయ ఆరోపణలు భవిష్యత్తులో తమకు ముప్పు తెచ్చిపెట్టడం ఖాయమని వారు ఆందోళన వ్యక్తంచేసినట్టు సమాచారం. 'ఇప్పుడు వాళ్ల లెక్కలు తీస్తున్నాం.ప్రభుత్వ నిర్ణయాలు తెలుసుకోండి రేపు బీఆర్ఎస్ వాళ్లు మన భూముల లెక్కలు తీస్తే పరిస్థితి ఏంది?' అని పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు సీఎంను ప్రశ్నించినట్టు తెలిసింది. 'వాళ్లు ప్రతిపక్షంలో ఉన్నారు కాబట్టి ఇప్పుడేమీ కాదు.. ...మిగతా 2 లో...”

### స్కూళ్లు తెరిచిన రోజే యూనిఫామ్ ఇవ్వాలి..

# అధికారులకు సీఎం ఆదేశాలు



“విద్యార్థులకు పంపిణీ చేసే యూనిఫామ్ మరింత ఆకర్షణీయమైన రంగు ల్లో ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అందించే యూనిఫామ్, ఇతర సామగ్రిపై ఆయన శనివారం స మీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్స్ సూల్ పిల్లలకు ఒక జత యూనిఫామ్ పంపిణీ పూర్తయిందని, రెండో జత యూనిఫామ్‌ను నెలాఖరులోగా అందజేస్తామని అధికారులు తెలియజేశారు.స్థానిక సేవలను పొందండి ఎకేజీబీవీ, మాడల్ సూల్ విద్యార్థులకు రెం డు జతల యూనిఫామ్‌లు అందజేసినట్టు తెలిపారు. విద్యార్థులందరికీ నోటు పుస్తకాలు, సామగ్రి పంపిణీ పూర్తయిందని వివరించారు. వచ్చే విద్యాసంవత్సరం స్కూళ్లు తెరిచిన రోజే యూనిఫామ్, ఇతర సామగ్రి విద్యార్థులకు అం దేలా ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు

## దళితుల భూముల్లో అంగుళం కూడా తీసుకోం.. ఆయన మాటలు నమ్మొద్దు: మంత్రి పొంగులేటి

- కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై విచారణ నేపథ్యంలో దళిత రైతులకు నోటీసులు
- దళితుల భూములపై మంత్రి పొంగులేటి భరోసా
- భూ రికార్డుల పరిశీలన హక్కుల పరిరక్షణకేనని, భూసేకరణ కాదని వివరణ
- కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపణ



దళితులు, గిరిజనుల భూ హక్కులకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ రాష్ట్రంలోని దళితుల భూముల్లో అంగుళం కూడా ప్రభుత్వం తీసుకోదని, వారి భూములకు పూర్తి భద్రత కల్పిస్తామని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం స్పష్టం చేశారు. దళితులు, గిరిజనుల భూములను లాక్కోవడం ప్రజల ప్రభుత్వ విధానం కాదని ఆయన తేల్చిచెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం దళితుల భూములకు పూర్తి రక్షణ కవచంగా నిలుస్తుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. ...మిగతా 2 లో...



## రానున్న మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం

- సోమవారానికి వాయుగుండంగా, మంగళవారానికి తీవ్ర వాయుగుండంగా బలపడనున్న అల్పపీడనం
- గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులు
- సెప్టెంబర్ 24న పలు జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉండటంతో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు బలమైన ఈదురుగాలులు కూడా వీస్తాయని ఆదివారం విడుదల చేసిన బులెటిన్‌లో స్పష్టం చేసింది. ...మిగతా 2 లో...

## నేను వాళ్లూ, వీళ్లూ వదిలిన బాణాన్ని కాదు: కవిత

- కొడంగల్‌లో పాంచజన్య సంకల్ప సభ
- కొడంగల్ గడ్డపై నుంచి చెబుతున్నా..
- నేను ఎవరి బాణాన్ని కాదు అంటూ కవిత వ్యాఖ్యలు
- అధికారానికి దూరంగా ఉన్న బహుజనుల బాణాన్ని నేనని వ్యాఖ్య
- యువత, బహుజనుల కోసం ఎవరితోనైనా పోరాడుతానని ప్రకటన
- అక్షరాస్యత విషయంలో సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించిన కవితః



తాను వాళ్లూ వీళ్లూ వదిలిన బాణాన్ని కాదని, దశాబ్దాలుగా అధికారానికి, విద్యకు దూరంగా ఉన్న బహుజనుల బాణాన్ని అని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. యువత, బహుజనుల హక్కుల కోసం ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌తో అయినా కొట్లాడటానికి సిద్ధమని ఆమె ప్రకటించారు. ...మిగతా 2 లో...

## బ్రేకింగ్.. విదేశాంగ శాఖ మంత్రికి 'సర్' నోటీసు..!

కేంద్ర ఎన్నికల సంఘం తీసుకొచ్చిన ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా.. సామాన్యుల నుంచి రాజకీయ ప్రముఖులు, కేంద్ర మంత్రులు కూడా నోటీసులు ఎదుర్కొంటున్నారు. తాజాగా విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జై శంకర్ కూడా నోటీసులు అందుకున్నారు. ఢిల్లీలో సర్ ప్రక్రియలో భాగంగా ఆదివారం జై శంకర్ ఆయన సతీమణి క్యోకో జై శంకర్‌కు ఈ లేఖలు అందాయి. వీరితో పాటు సీబీఐ డైరెక్టర్, మాజీ ఆర్మీ అధికారులు సర్ నోటీసులు అందుకున్నారు.ఓటరు జాబితాలో సవరణలో భాగంగా దేశవ్యాప్తంగా పలువురు సర్ నోటీసులు అందుకుంటున్నారు. ఢిల్లీలో ఆదివారం కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్‌కు కూడా నోటీసు వచ్చాయి. 2002 ఢిల్లీ ఓటరు జాబితాలో జై శంకర్, ఆయన భార్య పేరు లేవు. దాంతో, ఓటరు జాబితాలో అవసరమైన మార్పుల కోసం సరైన ధ్రువ పత్రాలు సమర్పించాలని వీరికి ఎన్నికల సంఘం నోటీసులు ఇచ్చింది.



ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా, ఆయన కుటుంబ సభ్యులకు బీఎల్‌వోలు సర్ నోటీసు ఇచ్చారు.తాజాగా సర్ నోటీసు అందుకున్న వారిలో ఆర్మీ మాజీ అధికారి ఉపేంద్ర ద్వివేది, ఆయన భార్య.. సుప్రీం కోర్టు మాజీ న్యాయవాది రంజన దేశాయ్, ఆయన కుటుంబ సభ్యులు ఉన్నారు. 'విదేశాంగ మంత్రి సహా పలువురు అధికారులు, మాజీ న్యాయవాది, వారి కుటుంబ సభ్యుకు సిస్టమ్ ఆధారిత నోటీసులు అందించాం. ఈసీఐఎన్ఈటీలో వీరు తమ వివరాలను సరి చేసుకోవాలని కోరాం' అని ఢిల్లీ ఎన్నికల అధికారి వెల్లడించారు.

# ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డి ప్రమాదకరం...



అవకాశం ఉన్నా కరెంట్ ఇవ్వకుండా లేని కరవును సృష్టిస్తున్నారంటూ హరీశ్ రావు ఫైర్

- 24 గంటల కరెంట్ పోయి 6-7 గంటలకే పరిమితమైందని విమర్శలు
- మూడు పంటల నుంచి రైతుబంధు పెండింగ్‌లో పెట్టారని ఆరోపణ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రకృతి విపత్తు అయిన ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డే రాష్ట్రానికి అత్యంత ప్రమాదకరమని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కరెంట్ కోతలు విధిస్తూ, నీళ్లు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతోందని, రాష్ట్రంలో లేని కరవును సృష్టిస్తోందని ఆరోపించారు.యాదాద్రి భువన గిరి జిల్లా మోత్కూరులో పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హరీశ్ రావు మాట్లాడారు.

...మిగతా 2 లో...

# ఎల్ నినో ఎంత అబద్ధమో, బొగ్గు కొరత కూడా అంతే అబద్ధం : మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి

నీలగిరి వార్త

ఎల్ నినో పేరు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలు ఆడుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఆరోపించారు. ఎల్ నినో ఎంత అబద్ధమో, బొగ్గు కొరత కూడా అంతే అబద్ధమని వెల్లడించారు. నల్లగొండ జిల్లా కనగల్ మండలం తెలకంటి గూడెం గ్రామంలో ఎండిన పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానిది నేరపూరిత చర్య అని ఆరో పించారు. నీళ్లొచ్చినా కృష్ణా కింద పంటలు ఎందుకు ఎండబెడుతున్నారో సీఎం, మంత్రులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు కృష్ణా నీళ్లు వాడుకున్నామని అబద్ధం చెప్పిన మంత్రి ఉత్తమ్ కుమార్ రైతులకు ఏం సమాధానం చెపుతారని నిలదీశారు.గతంలోనూ కోమటిరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పంటలు సాగుచేసుకోలేకపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. కేసీఆర్ వచ్చినంకనే పంటలు సాగుచేసుకుని, బ్రహ్మాండంగా పంటలు పండించుకున్నారని, గడిచిన మూడేండ్లుగా పంటలు ఎండబెడుతున్నరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ హయాంలో వరుసగా నాణ్యమైన విద్యుత్తు 24 గంటలు అందించామని గుర్తు చేశారు.యాదాద్రి, భద్రాద్రిలో ఉత్పత్తి అయ్యే విద్యుత్ యూనిట్లు ఎందుకు నిలిపివేశారని ప్రశ్నించారు. నీళ్లు లేవని ఒకరు, బొగ్గు లేదని మరొకరు బంద్ పెడుతున్నారని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యమంటే రైతులను ఇబ్బందులు పెట్టడమేనా అని ప్రశ్నించారు. ఓట్లేసి ఎన్నుకున్న ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.



# ట్రాన్స్‌జెండర్లకు, కాంగ్రెస్ వాళ్లు చేసే దానికి తేడా లేదు : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

తెలంగాణ ప్రజలు కాంగ్రెస్, బీజేపీ లకు చెరో 8 ఎంపీ స్థానాలు ఇచ్చారు. కాంగ్రెస్ ఎంపీలు ప్రైవేటు వ్యక్తుల ఆస్తులపై దాడులు చేస్తున్నారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్ హరీష్ రావు ప్రైవేటు ప్రాపర్టీపై దాడి చేయడానికి వెళ్లారు. కాంగ్రెస్ వాళ్లు చెప్పి మరీ వెళ్తుంటే డీజీపీ ఏం చేస్తున్నారు. ఎంపీలు చేయాల్సిన పని ఇదేనా...? అని బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.ప్రపంచ పటాలు పరిశీలించండితెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అరికెపూడి గాంధీ అనే ఎమ్మెల్యే పోలీసుల సహాయంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని చంపడానికి వెళ్లారు. పోలీసు బందోబస్తుతో హరీశ్ రావు పొలాలకు కాంగ్రెస్ వాళ్లను పంపించారు. సీఎం ప్రైవేటు ఆస్తుల వద్దకు వెళ్తే ఊరుకుంటారా..? ప్రజలు మిమ్మల్ని అధికార పీఠం మీద కూర్చోబెట్టింది ఇందుకేనా..? తెలంగాణలో భూ దందా నడుస్తోంది . తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి భూ దందాలకు పాల్పడుతున్నారన్నారు.నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి పార్లమెంట్ నియోజకవర్గం గద్వాలలో కులాంతర వివాహం చేసుకున్నందుకు దళిత కుటుంబంపై దాడి జరిగింది. ట్రాన్స్ జెండర్లకు, కాంగ్రెస్ వాళ్లు చేసే దానికి తేడా లేదు. ట్రాన్స్ జెండర్లు కనీసం పోలీసులు చెప్పింది పాటిస్తున్నారు. ఎంపీలకు కేంద్ర ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తోంది. ఒక్కో ఎంపీకి 8 లక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. ప్రతి సంవత్సరం రూ.5 కోట్లు ఎంపీ ల్యాడ్స్ కింద నిధులు ఇస్తుంది. ఎంపీలు పార్లమెంట్ లో మాట్లాడాలి. తెలంగాణ ఉద్యమంలో మల్లు రవి,చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎక్కడ వున్నారు. తెలంగాణలో శాంతి భద్రతలు దారుణంగా దెబ్బతిన్నాయన్నారు.

## టీడీపీ కార్యాలయంలో గణనాథుడి లడ్డూ వేలం.

రూ .60,116కు దక్కించుకున్న కిలారు హరికృష్ణ.

నీలగిరి వార్త

నందిగామ పట్టణంలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన వినాయక నిమజ్జన ఉత్సవాలు ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా స్వామివారి చేతిలోని లడ్డూ ప్రసాదాన్ని వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో కమ్మవారిపాలెంకు చెందిన కిలారు శ్రీనివాసరావు (వాసు) తనయుడు కిలారు హరికృష్ణ రూ.60,116కు లడ్డూను దక్కించుకున్నారు.అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చేతుల మీదుగా లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులు పొందడం సంతోషంగా ఉందని హరికృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డే ప్రమాదకరం...

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో జరుగుతున్న సర్వేలన్నీ కేసీఆర్‌కు అనుకూలంగా ఉన్నాయని, అందుకే కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు పెరిగాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని చెప్పుకుంటూనే రాక్షస పాలన సాగిస్తోందని విమర్శించారు."అవకాశం ఉన్నప్పటికీ విద్యుదుత్పత్తి చేయకుండా బొగ్గు కొరత అనే సాకుతో కరెంట్ కోతలు విధిస్తున్నారు. కేసీఆర్ గారి హయాంలో 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తే.. ఇప్పుడు కేవలం 6-7 గంటల నాణ్యత లేని విద్యుత్ మాత్రమే వస్తోంది. దీంతో పంటలు ఎండిపోతున్నాయి. కృష్ణా నదిలో నీళ్లున్నా కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి లిఫ్టులను ఆన్ చేయడం లేదు," అని హరీశ్ రావు మండిపడ్డారు.మూడు పంటల నుంచి రైతుబంధు నిధులు విడుదల చేయలేదని, కరోనా కష్టకాలంలో కూడా కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు ఆపలేదని గుర్తుచేశారు. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిపై ప్రమాణం చేసి కూడా సీఎం రేవంత్ రెడ్డి దేవుణ్ని మోసం చేశారని ఆరోపించారు. బాండ్ పేపర్లపై ఇచ్చిన 420 హామీలు, గొర్రెల పంపిణీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాల ఊసే లేదని విమర్శించారు. తనను ప్రశ్నించినందుకు పిట్ట బెదిరింపులకు పాల్పడితే భయపడేది లేదని, ఆయన సంగతి చూస్తామని హెచ్చరించారు."కేసీఆర్‌పై బురద చల్లితే రైతులకు న్యాయం జరగదు. పాలించడం చేతకాకపోతే నుదుటిపై 'నామమ్' రాసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలి" అని హరీశ్ రావు హితవు పలికారు.

# రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు.. బాబు ముందు పిల్లి.. కేటీఆర్ సెటైర్లు

మొదటిపేజీ తరువాయి

కరెంట్ కోసం ముఖ్యమంత్రి సొంత ఊరైన కొండారెడ్డిపల్లి రైతులు ధర్నా చేయడం రేవంత్‌రెడ్డికి సిగ్గుచేటని ధ్వజమెత్తారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ తెచ్చిన కరువు వచ్చింది అంటూ నిప్పులుచెరిగారు. ఈ సర్కార్‌కు యూరియా ఇచ్చే తెలివి లేదు.. రైతుబంధు చేసే తెలివి లేదు.. రుణమాఫీ చేసే తెలివి లేదు.. ఆఖరికి నీళ్లు ఇచ్చే తెలివి కూడా లేదని ఎద్దేవా చేశారు. 'జూరాల, ఆల్మట్టి, నారాయణపూర్‌లో ఉన్నాయి.. కింద శ్రీశైలంలో ఉన్నాయి.. పక్క రాష్ట్రంలో అధికారంలో ఉన్నది కూడా మీ పార్టీయే కదా! రేవంత్ రెడ్డీ.. నీకు చేతనైతే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాయ్.. లేదా మమ్మల్ని పంపు.. మా రైతులకు నీళ్లు విడుదల చేయండి అని అడుగుతాం' అని చెప్పారు. తమకు రైతు ప్రయోజనం ముఖ్యమని, రాజకీయ ప్రయోజనం కాదని కేటీఆర్ స్పష్టంచేశారు. జూరాల ఆయకట్టు కింద ఉన్న వనపర్తి జిల్లాలో నీళ్లు సరిగ్గా రాక పంటలన్నీ ఆగమైపోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. జూరాలలో మొత్తం కాలమయిన తర్వాత ఇప్పటివరకు కేవలం మొత్తం కలిపి 18 టీఎంసీల నీళ్లు మాత్రమే ఇచ్చారని ధ్వజమెత్తారు. తన గురువు చంద్రబాబు కోసం మాత్రం 100 టీఎంసీలు వదిలిపెడ్తున్నాడని విమర్శించారు. కల్వకుర్తి పంపులు కూడా సరిగ్గా ఆన్ చేయలేదని మండిపడ్డారు. ఐదు పంపులు ఉంటే ఎన్నడూ ఏ ఒక్క రోజు కూడా 3 పంపులు కూడా సరిగ్గా నడుపలేదని ధ్వజమెత్తారు. ఇక కల్వకుర్తి కింద పది టీఎంసీలకు మించి నీళ్లు ఇవ్వలేదని పేర్కొన్నారు. జూరాలలో నీళ్లు ఉన్నా పైనుంచి ఇన్‌ఫ్లో లేక నీళ్లు వదలడం లేదని సీఈ చెప్పారని కేటీఆర్ తెలిపారు. తొక్కుకుంటూ వచ్చిన, పండబెట్టి తొక్కుతా అని ఎప్పుడూ డైలాగ్‌లు కొట్టే ముఖ్యమంత్రి, నిజంగానే పాలమూరులో వ్యవసాయాన్ని పండబెట్టిండు.. ఇక్కడి రైతులను తొక్కుతున్నడు. నీళ్లివ్వకుండా వారి బతుకులను ఆగం చేస్తున్నడు. కానీ మేము వదిలిపెట్టం.. గీ డ్రామాలతోటి తప్పించుకుంటావని అనుకుంటున్నావేమో.. రైతులను గోసపెట్టే సర్కార్ తాటతీస్తం.పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ 90శాతం నిర్మిస్తే.. దాన్ని ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోతున్నది. మరో 400 మీటర్ల కాలువ తవ్వితే కొడంగల్ దాకా నీళ్లు పోతయ్. కానీ సీఎం రేవంత్‌రెడ్డికి అది ఇష్టం లేదు. ఒకవేళ పూర్తి చేస్తే కేసీఆర్‌కు ఎక్కడ పేరొస్తదోనని.. నీళ్లు రానీయ అని పట్టుబడుతున్నడు. ఆంధ్రాకు మాత్రం కృష్ణా నీళ్లను వదిలిపెడ్తున్నడు.

# రానున్న మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం

మొదటిపేజీ తరువాయి

వివరాల్లోకి వెళితే, ఆది, సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు పడొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. ఇదే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తూ, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం ఉదయం ఉత్తర అండమాన్ సముద్రం, దాని పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమైన అల్పపీడనం, పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతోంది. ఇది సోమవారం (సెప్టెంబర్ 21) నాటికి తూర్పు మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా, మంగళవారం నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండంగా బలపడనుంది.బుధవారం ఉదయానికి ఈ వాయుగుండం ఉత్తర ఆంధ్రప్రదేశ్-దక్షిణ ఒడిశా తీరాలకు సమీపంలోకి చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో సెప్టెంబర్ 24న తెలంగాణలోని మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ ప్రత్యేకంగా హెచ్చరించింది. అలాగే ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల సహా మరికొన్ని జిల్లాల్లో గంటకు 50-60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. ఇదిలా ఉండగా, దక్షిణ కోస్తాంధ్ర, దాని పరిసర పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని వాతావరణ కేంద్రం వివరించింది. గడిచిన 24 గంటల్లో నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లో అత్యధికంగా 13.9 సెం.మీ., ములుగు జిల్లా ఏటూరునాగారంలో 10.4 సెం.మీ. వర్షపాతం నమోదైంది. తాజా హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# మన లెక్కలు తీస్తే ఎట్ల?.. మంత్రులు, ఎమ్మెల్యేల్లో మొదలైన గుబులు..!

మొదటిపేజీ తరువాయి

మనం అధికార పక్షంలో ఉన్నాం, ప్రజలకు ఏం సమాధానం చెప్తాం' అని నిలదీసినట్టు తెలిసింది. మనందరికీ నిబంధనలకు విరుద్ధంగా భూములు లేవా? వాటి గురించి ఏం చేద్దాం? అని ప్రశ్నించినట్టు సమాచారం. అందరికీ ఎక్కడో ఒక చోట చిన్నదో, పెద్దదో ఫామ్‌హౌస్‌లు ఉన్నాయని, ఇది ప్రస్తుత కాలంలో కామన్‌గా మారిపోయిందని అన్నట్టుగా తెలిసింది. బీఆర్ఎస్ వాళ్లు మనందరి ఫామ్‌హౌస్‌ల లెక్కలు తీసి ప్రజల ముందుపెడితే ఎలా? అని ప్రశ్నించినట్టుగా సమాచారం.కొత్త చట్టాలను పరిశీలించండి ఎలాగూ మన ప్రభుత్వం మరోసారి వచ్చే పరిస్థితిలేదని, వచ్చేది పక్కాగా బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఆ తర్వాత తమ పరిస్థితి ఏందని ప్రశ్నించినట్టు తెలిసింది. ఈ భేటీ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి తీరును ఇద్దరు మంత్రులు ఎండగట్టినట్టుగా తెలిసింది. 'కేసీఆర్ కుటుంబం భూముల వివాదంలో మీరు అనుసరిస్తున్న విధానం తప్పుగా అనిపిస్తున్నది' అని కుండబద్దలు కొట్టినట్టు తెలిసింది. దీనిపై పునరాలోచన చేసుకోవాలని, లేనిపక్షంలో తమ ప్రభుత్వానికి, పార్టీకి ఉరితాడై బిగుసుకుంటుందని, దళితులతో పెట్టుకోవడం మంచిది కాదని తేల్చి చెప్పినట్టుగా తెలిసింది. వెయ్యి ఎకరాలన్నారు.. ఉన్నది 67 ఎకరాలే కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం భూవిస్తీర్ణంపై సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ఆరోపణలు సైతం ఈ భేటీలో చర్చకు వచ్చినట్టు తెలిసింది. ఈ సందర్భంగా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ విషయాన్ని ప్రస్తావించారని తెలిసింది. 'ఎన్నికల సమయంలో, నెలరోజుల కిందటి వరకూ మీరే కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం వెయ్యి ఎకరాలంటూ ప్రచారం చేశారు. ఇప్పుడు అసెంబ్లీ సాక్షిగా 67 ఎకరాలు మాత్రమేనని లెక్కలతో సహా చెప్పారు. ఇదేం విధానం, ఏం చెప్పదలుచుకుంటున్నారు?' అని ప్రశ్నించినట్టు తెలిసింది. మీరే వెయ్యి ఎకరాలని ఆరోపించి, ఇప్పుడు మీరే మీ నోటితో 67 ఎకరాలని ఎలా చెప్తారని నెటిజన్లు సైతం ప్రశ్నిస్తున్నారు. మీరే కేసీఆర్‌కు క్లీన్‌చిట్ ఇచ్చారని అన్నట్టు తెలిసింది. ఇలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని వారించినట్టు సమాచారం.

## దళితుల భూముల్లో అంగుళం కూడా తీసుకోం.. ఆయన మాటలు నమ్మొద్దు: మంత్రి పొంగులేటి

మొదటిపేజీ తరువాయి

దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల ఆశీస్సులతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పొంగులేటి పేర్కొన్నారు. సామాజిక న్యాయం, పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వాల ప్రధాన ప్రాధాన్యతలని అన్నారు. భూసంస్కరణలు, భూ పంపిణీ వంటి చారిత్రక నిర్ణయాలతో నిరుపేద దళితులకు భూములు ఇచ్చి హక్కులు కల్పించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో సుమారు 25 లక్షల ఎకరాల భూమిని దళితులకు, 2 లక్షల ఎకరాల పోడు భూములను గిరిజనులకు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని పేర్కొన్నారు. అధికారంలోకి వస్తే దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి మోసం చేసిన 'దొర' కేసీఆర్ మాటలను నమ్మవద్దని ఆయన ప్రజలను కోరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌పై విచారణ జరుపుతామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన నేపథ్యంలో ఈ వివాదం మొదలైంది. ఈ ఫామ్‌హౌస్ దాదాపు 700 ఎకరాల్లో విస్తరించి ఉందని, అందులో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ముఖ్యమంత్రి ఆరోపించారు. ఈ క్రమంలోనే ఎర్రవల్లి గ్రామానికి చెందిన 120 మంది దళిత రైతులకు రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారు. భూ యాజమాన్య హక్కులకు సంబంధించిన పత్రాలతో హాజరుకావాలని ఆ నోటీసుల్లో పేర్కొనడంతో దళితుల్లో ఆందోళన మొదలైంది. ఈ నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. "ప్రభుత్వం మీ భూమిలో అంగుళం కూడా తీసుకోదు. మీ భూములను స్వాధీనం చేసుకునే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదు. మీ భూముల విషయంలో ఎలాంటి భయం, ఆందోళన అవసరం లేదు. ప్రజల ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది" అని దళితులకు భరోసా ఇచ్చారు. భూ రికార్డుల పరిశీలన, సర్వే, భూ సమస్యల పరిష్కారం వంటి ప్రక్రియలను భూములు లాక్కోవడంగా చూడటం సరికాదని ఆయన హితవు పలికారు. ప్రజల భూ హక్కులను స్పష్టంగా నమోదు చేయడం, వివాదాలను పరిష్కరించడం, వారి హక్కులకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.కొంతమంది శక్తిమంతమైన వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం దళితులను రెచ్చగొట్టేందుకు ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తూ భయాందోళనలు సృష్టిస్తున్నారని మంత్రి ఆరోపించారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఇలాంటి ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్య చట్టబద్ధంగా, పారదర్శకంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## నేను వాళ్లూ, వీళ్లూ వదిలిన బాణాన్ని కాదు: కవిత

మొదటిపేజీ తరువాయి

వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో ఆదివారం నిర్వహించిన 'పాంచజన్య సంకల్ప సభ'లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.సభకు ముందు కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా వేదిక వద్దకు చేరుకున్న కవిత, తన రాజకీయ వైఖరిని వివరిస్తూ ప్రత్యర్థులపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "నన్ను కాంగ్రెస్ వదిలిన బాణమని బీఆర్ఎస్ వాళ్లు, కేసీఆర్ వదిలిన బాణమని రేవంత్‌రెడ్డి అంటున్నారు. మరికొందరు తలకాయ లేనివాళ్లు బీజేపీ బాణమని మాట్లాడుతున్నారు. కొడంగల్ గడ్డపై నుంచి నేను ఒక్కటే చెబుతున్నా. నేను తెలంగాణ బహుజనుల బాణాన్ని. యువజనుల యుద్ధ నినాదాన్ని. అంబేద్కర్ వాదాన్ని, మహాత్మ జ్యోతిబా ఫులే ఆత్మగౌరవ నినాదాన్ని నేను" అని కవిత ఉద్ఘాటించారు.ఒక మహిళ ఎవరి మద్దతు లేకుండా రాజకీయంగా నిలబడగలదని నిరూపించేందుకే ఇక్కడికి వచ్చానని, ప్రజలు తనకు ధైర్యం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కవిత విమర్శలు చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని గట్టు, కేటీ దొడ్డి మండలాల్లో అక్షరాస్యత రేటు అఫ్గానిస్తాన్‌తో సమానంగా ఉందని, గతంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన రేవంత్ రెడ్డి అప్పుడు ఏం చేశారని నిలదీశారు. దేశంలో మహిళలను మహరాణులుగా కీర్తిస్తారని, కానీ వంటింట్లోని గిన్నెల మీద కూడా మగవాళ్ల పేర్లే ఉంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. 29 రాష్ట్రాలున్న దేశంలో కేవలం ఒక్క రాష్ట్రానికి మాత్రమే మహిళ ముఖ్యమంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు. బహుజనులు, మహిళలు, యువత రాజకీయంగా ఎదిగేందుకు తన పోరాటం కొనసాగుతుందని కవిత తెలిపారు.

# కందుకూరు రోడ్డు గోరం

**ఇక్కడి నుంచి రావద్దు అంటూ కట్టెలు కవర్లు పాతిన సమీప ప్రజలు**

**రోడ్డు ఇలా పోయేది ఎలా?**

**కందుకూరు డిండి రోడ్డు**

దేవరకొండ నీలగిరి వార్త

పడమటి పల్లి నుండి కందుకూరుకు పోయి రోడ్డు గుంతల మయంగా మారి ప్రమాదకరంగా చేరినప్పటికీ పట్టించుకునే నాథుడే లేదన్న వార్తలు వినవస్తున్నాయి. పడమటపల్లి నుండి కందుకూరుకు పోయేటువంటి పిడబ్ల్యుడి మోకాలు లోతు గుంత ఏర్పడింది. ప్రమాద భరితంగా మారిన రోడ్డు మధ్యలో ప్రమాద సూచికల కోసం కట్టెలు, కవర్లను ఏర్పాటు చేసి ఈ గుంత గుండా రావద్దు అంటూ.ఆ ప్రాంతవానికి చెందిన వాసులు ఏర్పాటు చేశారు. ఆర్ అండ్ బి అధికారులకు తెలియకపోవడం శోచనీయం రహదారి మధ్యలో రోడ్డు పై గుంత ఏర్పడి చాలా రోజులు అవుతున్నప్పటికీ ఆర్ అండ్ బి అధికారులకు తెలియకపోవడమా? తెలిసి పట్టించుకోవడం లేదన్న వార్తలు వినవస్తున్నాయి.రాత్రి సమయంలో వెళ్లేటు వంటి వాహనదారులకు గుంత కనిపించ కపోవడం ప్రమాదాల బారిన పడేటువంటి అవకాశం ఉందని ఈ రోడ్డు ప్రాంత తండావాసులు అంటున్నారు. పట్టించుకో కుంటే ప్రమాదాలే ప్రమాదాలేఇ కనైనా అధికారులు స్పందించి రోడ్డు మధ్యలో ఏర్పడిన గుంతలను పూడ్చాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు లేనియెడల ప్రమాదాలు జరిగేటటువంటి అవకాశం ఉందని వారు అంటున్నారు.





# నంది అవార్డు అందుకున్న రచ్చ ఉపేందర్

**గ్లోబల్ ఎక్సలెంట్ ఐకాన్ 2026 అమేచర్ స్పోర్ట్స్ అండ్ కల్చర్ అవార్డ్స్**

**ప్రజా సేవకుడిగా అవార్డు బహూకరణ**

**అభినందించి అవార్డును అందించిన అమర్ సింగ్, కేశవ్ గౌడ్, చైతన్య**

దేవరకొండ నీలగిరి వార్త

ఉత్తమ ప్రజా సేవలు అందిస్తూ మెరుగైన సమాజం కోసం కృషి చేస్తూ పల్లెల్లో ప్రజలతో కలిసి మెలిసి నవ సమాజం కోసం కృషి చేసిన రచ్చ ఉపేందర్ కు నంది అవార్డు ద్వారా సత్కరించి జ్ఞాపికను అందించారు. ఆదివారం హైదరాబాదులోని కాటేదాన్ స్పోర్ట్స్ క్లబ్ లో ఏర్పాటుచేసిన అవార్డుల కార్యక్రమంలో గ్లోబల్ ఐకాన్ 2026 అమేచర్ స్పోర్ట్స్ అండ్ కల్చర్ అవార్డ్స్ అసోసియేషన్ నిర్వాహకులు షియాన్స్ అమర్ సింగ్, కేశవ్ గౌడ్, చైతన్య లు మాట్లాడుతూ కొయ్యలగూడెం గ్రామానికి చెందిన రచ్చ



ఉపేందర్ వృత్తి రీత్యా చేనేత కార్మికుడని చేనేత వృత్తిలో కొనసాగుతూనే ప్రజాక్షేత్రంలో అడుగిడిగి ప్రజలకు సేవలు అందిస్తున్నారని ఆయన కుటుంబం సైతం ప్రజాక్షేత్రంలో పనిచేస్తున్నారని తెలిపారు. సామాన్యమైన



జీవితంతో ప్రారంభించిన ఆయన ప్రయాణం నేడు ఎందరికో ఆదర్శంగా నిలుస్తుంది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనను దేవరకొండ పట్టణానికి చెందిన ముసిని అంజన్, ముసిని అంజిబాబు ,లు సైతం కృషి పట్టుదల అంకితభావం కలిగినటువంటి రచ్చ ఉపేందర్ లాంటి వ్యక్తి చాలా అరుదుగా ఉంటారని తెలిపారు .గ్లోబల్ ఎక్సలెంట్ ఐకాన్ 2026 నంది అవార్డు గ్రహీత రచ్చ ఉపేందర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన కుటుంబ సభ్యులు గ్లోబల్ ఎక్సలెంట్ ఐకాన్ 20 26 అమేచర్ స్పోర్ట్స్ అండ్ కల్చర్ అవార్డ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో (నంది అవార్డు) పొందిన రచ్చ ఉపేందర్ ను కుటుంబ సభ్యులు రచ్చ భార్య నిర్మల కుమారుడు రచ్చ సాయికుమార్, తో పాటు కుమార్తె అల్లుడు కాటబత్తిని కావ్య, కాటబత్తిని సంపత్ కుమార్, వియ్యంకుడు వియ్యపురాలు కాటబత్తిని నరసింహ శోభారాణి ,లతోపాటు సోదరులు రచ్చ వెంకటేష్, రచ్చ బుచ్చి రాములు ,రచ్చ చంద్రశేఖర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉత్తమ సేవలకు నంది అవార్డు

**మట్టిలో మాణిక్యం**

**దేవరకొండ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మిషన్ భగీరథ కేతావత్ నగేష్**

దేవరకొండ నీలగిరి వార్త

ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజలకు సేవలు అందించడంలో నిరంతరాయంగా మిషన్ భగీరథ రంగంలో దేవరకొండ డివిజన్ స్థాయిలో ఉత్తమ సర్వీస్ ఓరియెంటెడ్ నంది అవార్డును గ్లోబల్ ఎక్సలెంట్ ఐకాన్ 2020 26 అమేచర్ స్పోర్ట్స్ అండ్ కల్చర్ అవార్డ్స్ అసోసియేషన్ సభ్యులు దేవరకొండ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మిషన్ భగీరథ కేతావత్ నగేష్ కు ఆదివారం హైదరాబాదులోనే కాటేదాన్ స్పోర్ట్స్ క్లబ్లో (నంది అవార్డు)ను బహుకరించి శాలువతో సన్మానించి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా సంస్థ షియాన్స్ అమర్ సింగ్ , కేశవ గౌడ్, చైతన్య లు మాట్లాడుతూ వృత్తి ధర్మాన్ని




గుర్తు ఎరిగి మిషన్ భగీరథలో విశిష్ట సేవలు అందిస్తూ జిల్లా రాష్ట్రస్థాయి అధికారుల ప్రశంసలను పొందడంతో పాటు ప్రజా ప్రతినిధుల ప్రజల



మన్ననలను పొంది డివిజన్ స్థాయిలో ప్రశంసలు అందుకుంటున్నారని అందుకుగాను తమ సంస్థ నుండి సర్వీస్ ఓరియంటెడ్ ఆఫీసర్ నంది అవార్డును బహూకరించామని తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతం పుట్టి ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగం సాధించినప్పటికీ గర్వపడకుండా ప్రజల మంచినీటి అవసరాలను తండాలు మొదలుకొని మారుమూల ప్రాంతాల వరకు అలసత్యం లేకుండా సరఫరా చేయడంలో బాధ్యతాయుతంగా పనిచేస్తున్నారని తెలిపారు.ఆయన సేవలను గుర్తించిన సంస్థ నంది అవార్డుతో సత్కరించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షియాన్స్ అమర్ సింగ్, షియాన్స్ కేశవ గౌడ్, చైతన్య మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# అభ్యుదయ రైతుకు వరించిన నంది అవార్డు

**నూతన వంగడాలతో పంటలు పండిస్తున్న ఆదర్శ రైతు కొర్ర మంగ్తా**

**రైతు లోకానికి ఆదర్శంగా నిలుస్తున్న కొర్ర మంగ్తా**

దేవరకొండ నీలగిరి వార్త

దేశానికి వెన్నుముక రైతు.. వ్యవసాయంలో వస్తున్న వంగడాలను తెస్తూ పంట మార్పిడి ద్వారా నూతన వ్యవసాయ వరవడిని సృష్టిస్తున్న అభ్యుదయ రైతు కొర్ర మంగ్తా కు అభ్యుదయ నంది అవార్డు వరించింది. అవార్డు వరించింది బహుకరించారు. గ్లోబల్ ఎక్సలెంట్ ఐకాన్ 2026 అమెజాన్ స్పోర్ట్స్ అండ్ కల్చర్ అవార్డ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కాటేదాన్ స్పోర్ట్స్ క్లబ్లో అభ్యుదయ రైతు గా నంది అవార్డునిస్తూ శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ దేవరకొండ మండలంలోని గొట్టిముక్కల కోర్ర తండాకు చెందిన కొర్ర మంగ్తా వ్యవసాయ పరిశోధన కేంద్రాలలో వంగడాలను శాస్త్రవేత్తల ద్వారా తెలుసుకొని తన వ్యవసాయ క్షేత్రంలో తక్కువ పెట్టుబడి తో పంటలను పండిస్తున్నాడు. ఆ వంగడాలద్వారా అధిక లాభ సాటి పంటలు పండిస్తూ వంగడాలను రైతులకు ఉచితంగా అందజేస్తున్నారని తెలిపారు. భూమి సారాన్ని కాపాడడంతోపాటు సేంద్రియ ఎరువుల ద్వారా పంట



మార్పిడిలను చేస్తూ వ్యవసాయాన్ని ప్రపంచానికి తెలియజేస్తున్నారని తెలిపారు. ఆయన శ్రమ పట్టుదల కృషి నేటి సమాజంలోని రైతులకు ఎంతో ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రతి పంటల



దిగుబడులను పెంపొందించేందుకు దేవరకొండ మండలంలోని వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు తీసుకుంటూ తాను ఒక వ్యవసాయ శాస్త్రవేత్తగా రైతులకు సూచనలు సలహాలు ఇస్తున్నారని తెలిపారు. ఆయనను అభ్యుదయ రైతుగా గుర్తిస్తూ అవార్డును అందిస్తూ శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలిపారు.

# ఏజెన్సీలో గిరిజనుల భూ పోరాటం ఉద్ధృతం

**-- పూసం పుల్లారావు అక్రమ అరెస్టుపై సీపీఎం తీవ్ర ఆగ్రహం**

**తక్షణమే పుల్లారావును విడుదల చేయాలని డిమాండ్**

**భూస్వాములకు కొమ్ముకాస్తున్న రెవెన్యూ, పోలీసు యంత్రాంగం**

**30 ఏళ్లుగా సాగులో ఉన్న గిరిజనులకు వెంటనే పట్టాలు ఇవ్వాలి**

నీలగిరి వార్త

ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం మరలగూడెం గ్రామానికి చెందిన గిరిజన రైతు పూసం పుల్లారావు అక్రమ అరెస్టును సీపీఎం టీ నర్సాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి మడకం సుధారాణి, జిల్లా కమిటీ సభ్యులు గూడెల్లి వెంకట్రావు పత్రికలను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఏజెన్సీ భూ పోరాటాలలో న్యాయపరమైన పోరాటాన్ని అణచివేస్తూ అధికారులు, పోలీసులు భూస్వాములకు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. గత 30 సంవత్సరాలుగా వన్/సెవెంటీ (1/70) చట్టం ప్రకారం గిరిజనుల చేతిలో ఉన్న భూమిని గిరిజనేతలకు కట్టబెట్టేందుకు స్థానిక రెవెన్యూ, పోలీసు యంత్రాంగాలు సకల ప్రయత్నాలు చేస్తున్నాయని మండిపడ్డారు. తక్షణమే అక్రమంగా అరెస్టు చేసిన పూసం పుల్లారావును బేషరతుగా విడుదల చేయాలని, భూ పోరాటాల విషయాలలో పోలీసు యంత్రాంగం జోక్యాన్ని నిరోధించాలని డిమాండ్ చేశారు. గత 30 ఏళ్లుగా సాగులో ఉన్న గిరిజనుల భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని, వారిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అనుబోలు మురళి, మడకం కుమారి, బరగడ కుమారి, శిరీష తదితరులు పాల్గొన్నారు

# మోదుగు రామారావు, మోదుగు లక్ష్మణ్, కాకాని గంగరాజు, మోదుగు సుధాకర్ ఆధ్వర్యంలో పేదమట గూడెంలో ఘనంగా గణేష్ వేడుకలు!

నీలగిరి వార్త

ఏలూరు జిల్లా, టీ. నర్సాపురం మండలం పేదమట గూడెంలో వినాయక నిమ్మజ్జన వేడుకలు ప్రముఖులు మోదుగు రామారావు, మోదుగు లక్ష్మణ్, కాకాని గంగరాజు మరియు మోదుగు సుధాకర్ ల ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగాయి. అలాగే గ్రామస్తులు అందరూ కలిసి ముందుండి నడిపించిన ఈ వేడుకల్లో, వినాయకుడి ఊరేగింపు గ్రామంలో కోలాహలంగా సాగింది. యువకులు డీజే పాటలకు కేకలు వేస్తూ, డ్యాన్సులు చేస్తూ ఊరేగింపును ఎంతో ఉత్సాహంగా ముందుకు నడిపించారు. డీజే హోరు, భక్తుల జయధ్వనుల నడుమ ఈ ఊరేగింపు గ్రామ పెద్దచెరువు వరకు చేరుకుంది.పెద్దచెరువు వద్ద భారీగా తరలివచ్చిన భక్తులు గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికి, భక్తిశ్రద్ధలతో నిమ్మజ్జనం పూర్తి చేశారు. గ్రామమంతా పండగ వాతావరణం సంతరించుకోగా, ఈ ప్రముఖులు మరియు గ్రామ ప్రజల భాగస్వామ్యంతో నిమ్మజ్జన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



# ఏలూరులో తీవ్ర కరువు పరిస్థితులు.. ప్రభుత్వం తక్షణమే కరువు ప్రకటించాలి: ఏపీ రైతు సంఘం డిమాండ్!

నీలగిరి వార్త

ఏలూరు జిల్లాలో కరువు పరిస్థితులు తీవ్ర రూపం దాల్చాయి. ఎల్ నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణమే స్పందించి జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం ఏలూరులోని అన్నే భవనంలో జరిగిన సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కట్టా భాస్కరరావు మరియు కె. శ్రీనివాస్ ఈ డిమాండ్లను గట్టిగా వినిపించారు. ప్రధాన డిమాండ్లు – సమస్యలు: తాగు, సాగు నీటి సంక్షోభం : లోటు వర్షపాతం కారణంగా భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయాయి. బోర్లలో నీరు రాక ఉద్యాన పంటలు ఎండిపోతున్నాయి. చెరువుల్లో చుక్క నీరు లేక వేలాది ఎకరాల్లో విత్తనాలు కూడా వేయలేని దుస్థితి ఏర్పడింది.పశుపోషకుల అవస్థలు: వర్షాభావం వల్ల పశువులు, గొర్రెలు, మేకలకు తాగునీరు, మేత కరవైంది. పశుగ్రాస కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు, పశుపోషణకు బ్యాంకు ద్వారా 90 శాతం సబ్సిడీ రుణాలు అందించాలి. ఉపాధి కూలీల ఇబ్బందులు: వ్యవసాయ పనులు లేక, పెరిగిన నిత్యావసరాల ధరలతో భూమిలేని కూలీలు, గ్రామీణ పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిబంధనలు సడలించి అడిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పించాలి. రైతులకు నష్టపరిహారం: అసలు పంటలే వేయని రైతులకు ఎకరాకు రూ. 10,000 నష్టపరిహారం ఇవ్వాలి.పంటలు వేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 30,000 పరిహారం అందజేయాలి. రుణాలు మరియు బీమా: రైతుల రూ. 2 లక్షల వరకు రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలి. కౌలు రైతులు చెల్లించిన ముందస్తు కౌలును తిరిగి ఇప్పించాలి. అన్ని పంటలకు ఉచిత బీమా వర్తింపజేస్తూ, రైతులు చెల్లించిన ప్రీమియంను ప్రభుత్వమే రీయంబర్స్ చేయాలి.కరువు కాలంలో నిబంధనల పేరుతో కాలయాపన చేయకుండా, ప్రభుత్వం తక్షణమే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాలని రైతు సంఘం నాయకులు హెచ్చరించారు.



# మియాపూర్‌లో ఘనంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు.. పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్ యలమంచి ఉదయ్ కిరణ్

**మియాపూర్ నీలగిరి వార్త**

మియాపూర్ మక్త మహబూబ్‌పేట్ డివిజన్ పరిధిలోని ప్రజయ్ షెల్టర్స్, ఎస్ఆర్ ఎస్టేట్స్, నైలా గేటెడ్ కమ్యూనిటీ, ఎఫ్‌సీఐ కాలనీ తదితర ప్రాంతాల్లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక వాతావరణం, సంప్రదాయ బద్ధమైన కార్యక్రమాలు మరియు స్థానికుల ఉత్సాహభరిత భాగస్వామ్యంతో ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 4వ, 5వ, 6వ రోజు నిర్వహించిన శ్రీ వినాయక పూజా కార్యక్రమాల్లో యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొని శ్రీ విఘ్నేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నైలా గేటెడ్ కమ్యూనిటీ, ఎస్ఆర్ ఎస్టేట్స్‌లో జరిగిన 5వ రోజు వేడుకల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ కూడా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి, ఐశ్వర్యం, సౌభాగ్యం మరియు సర్వతోముఖ అభివృద్ధి కలగాలని శ్రీ వినాయక స్వామివారిని ప్రార్థించారు. మియాపూర్ ప్రజయ్ షెల్టర్స్‌లో నిర్వహించిన 4వ రోజు వేడుకల్లో యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ శంకర్, గోపాల్ కృష్ణ, వెంకట్రావు, వంశీ తదితరులతో పాటు మహిళలు, యువత, స్థానిక నివాసితులు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. నైలా గేటెడ్ కమ్యూనిటీలో నిర్వహించిన 5వ రోజు వేడుకల్లో వి.జగదీశ్వర్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సయ్యద్ గౌస్, రవి, నైలా ఉత్సవ కమిటీ సభ్యులు కర్ర మూర్తి, మధు, మాధవ వర్మ, కార్తీక్, సుమంత్, స్వామి, కామేష్, రవితేజ, శరత్, వంశీ, ప్రవీణ్, మనోజ్, రామ్ తదితరులు పాల్గొన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎస్ఆర్ ఎస్టేట్స్‌లో నిర్వహించిన 5వ రోజు శ్రీ వినాయక పూజా కార్యక్రమంలో వి. జగదీశ్వర్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఎస్టేట్స్ ఉత్సవ కమిటీ చైర్మన్ చక్రపాణి, వెంకటేశ్వర్లు, బాబ్జీ, సత్యనారాయణ, సి. శ్రీనివాసులు, నరసింహారావు, సురేష్, నాని, నర్సారెడ్డి, శరత్, మధు, వంశీ, ప్రవీణ్, కార్తీక్, మనోజ్, రామ్ తదితరులు పాల్గొన్నారు. ఎఫ్‌సీఐ కాలనీలో 6వ రోజు వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులు, స్థానిక



నివాసితులు మరియు ప్రజలకు అన్నదానం అందించారు. ఎఫ్‌సీఐ కాలనీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు శివ శంకర్, ప్రధాన కార్యదర్శి రాకేష్ సింగ్, కోశాధికారి బాబు రావు, కమిటీ సభ్యులు విజయ్ కుమార్, శశికాంత్, సాయి కాంత్, చంద్ర మౌళి, గణేష్, విష్ణు, మహేందర్, ప్రణవ్ సాయి తదితరులు పాల్గొని కార్యక్రమ ఏర్పాట్లను సమన్వయం చేశారు. ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో శరత్, మధు, రాధాకృష్ణ, వంశీ, ప్రవీణ్,



రత్నాచారి, వినోద్ తదితరులతో పాటు టీఎన్ నగర్ అవిఘ్న యూత్ అసోసియేషన్ సభ్యులు, మహిళలు, యువత, స్థానిక నివాసితులు, ఉత్సవ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు. మియాపూర్ పరిధిలోని వివిధ కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలలో జరుగుతున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు భక్తి, సంప్రదాయం, సేవా భావం, సామాజిక ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. పూజా కార్యక్రమాలతో పాటు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలను నిర్వహించారు.

# మల్టీపర్పస్ స్టాల్ లో అదనపు చార్జీల వసూలు ప్రయాణికుల దగ్గర దోపిడి

**లీటర్ వాటర్ బాటిల్ పైన అదనపు 6 రూపాయలు**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిది**




దక్షిణ మధ్య రైల్వే వికారాబాద్ రైల్వే జంక్షన్ లో మల్టీ పర్పస్ స్టాల్ వికారాబాద్ బేగంపేట్ సికింద్రాబాద్ మల్టీ పర్పస్ స్టాల్లో ఒక లీటర్ వాటర్ బాటిల్ పై ఎమ్మార్పీ రేట్స్ 14 రూపాయలు ఉండగా అదనపు చార్జీ ఆరు రూపాయలు తో అమ్మడం దాన్ని ప్రశ్నించినందుకు ప్రయాణికులపై స్టాల్ సిబ్బంది దాడికి పాల్పడుతున్నారు. అదనపు చార్జీలు వసూలు చేస్తే రైల్వే శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారని ప్రజలకు నమ్మకం ఉంది అయినా స్టాల్లో ఇష్టానుసారంగా ప్రయాణికుల దగ్గర ఫ్రిడ్జికూలింగ్ చార్జీలతో వసూలు చేయడం జరుగుతుంది రైలులో నిర్దిష్ట ధర ఎంఆర్పి కంటే ఎక్కువ చేయడంపై ప్రయాణికులు ఫిర్యాదు చేసినప్పుడు జరిగిన కొన్ని ప్రధాన దాడులు ఘటనలు జరుగుతున్నాయి. వాటిపై రైల్వే శాఖ చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు జరిమానాలు ఎమ్మార్పీ కంటే ఎక్కువగా విక్రయిస్తే రైల్వే శాఖ సంబంధిత క్యాటరింగ్ సంస్థలపై లేదా వండర్లపై చర్యలు తీసుకుంటారా వేచి చూడలి. అదనంగా వసూలు చేసిన వెందర్లపై రైల్వే అధికారులు సదరు కాంటాక్టపై చర్యలు తీసుకుంటారాని ప్రజల్లో నమ్మకం దక్షిణ మధ్య రైల్వే సిబ్బందిపై నమ్మకం ఉందని ప్రజలకు అభి భయపడ్డారు బేగంపేట్ వికారాబాద్ దక్షిణ మధ్య రైల్వే సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించారు వారిని వివరణ కోరగా : మల్టీపర్పస్ స్థలపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# వినాయక నిమజ్జనం కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**డీజే సాంప్రదాయాలకు దూరంగా.. హిందూ సాంప్రదాయా నృత్యాలతో శోభాయాత్ర నిర్వహిద్దాం : వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షులు మాధవరెడ్డి**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వికారాబాద్ పట్టణంలో ఈనెల 25న జరిగే వినాయక నిమజ్జనం శోభయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని వికారాబాద్ పట్టణ వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మాధవరెడ్డి కోరారు. ఈరోజు పట్టణంలోని రామమందిరంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో.. లిఉత్సవ కమిటీ అధ్యక్షుడు మాధవరెడ్డి గారు, మున్సిపల్ వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి గారు, గౌరవ అధ్యక్షుడు చిగుళ్లపల్లి రమేష్ కుమార్‌లి మాట్లాడుతూ. వినాయక చవితికి ప్రతీకగా ఉన్న వికారాబాద్ పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా శోభయాత్ర కార్యక్రమం సరిగా నిర్వహించడం సాధ్యం అవడం లేదు. డీజే సంప్రదాయాలకు స్వస్థి పలికి సాంప్రదాయ బద్ధంగా శోభయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించడానికి వికారాబాద్ పట్టణంలోని మండపాల నిర్వాహకులు, భక్తులు, యువత ప్రతి ఒక్కరు సహకరించి విగ్నేశ్వరుడి శోభయాత్ర కార్యక్రమాన్ని సాంప్రదాయ పద్ధతిలో విజయవంతం చేయడానికి సహకరించాలని కోరారు. సాయంత్రం 5 గంటల లోపు మీమీ విగ్నేశ్వరుడి విగ్రహాలు ఆలంపల్లి ప్రధాన రోడ్డు నుండి న్యూ గంజ్ లోకి వచ్చేలా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అనంతరం వికారాబాద్ డిఎస్పీ అంజయ్య., పట్టణ సీఐ రఘు కుమార్. మాట్లాడుతూ. శోభాయాత్ర సమయంలో భక్తులు, యువత పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్, వైస్ చైర్మన్ మల్లేశం, మాజీ మున్సిపల్ ఛైర్మన్ విశ్వనాథం సత్యనారాయణ, మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ , నాయకులు వడ్ల నందు, ఉత్సవ కమిటీ సభ్యులు అనంత్ రెడ్డి, శివరాజ్, ప్రశాంత్, యాష్కీ శిరీష, సత్యనారాయణ గౌడ్,







అనిల్, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, మండపాల



నిర్వాహకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్ఆర్పీఎస్, ఎమ్ఎస్పీ మండల అధ్యక్షులుగా జగపతి అంజయ్య మాదిగ

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్ఆర్పీఎస్)ఎమ్ఎస్పీ వ్యవస్థాపకులు మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి మండల నూతన కార్యవర్గాన్నిఎన్నుకున్నారు.ఎమ్ఆర్పీఎస్, ఎమ్ఎస్పీ మండల అధ్యక్షులుగా జగపతి అంజయ్య, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ రావుగళ్ళ బాబు మాదిగప్రకటించారు ,నూతన కార్యవర్గం ఎమ్ఆర్పీఎస్ ఎమ్ఎస్పీ రాజ్యాధికార సూచన మేరకు, అధికార ప్రతినిధిగా సాంసంగ్ మాదిగ, ఎమ్ఎస్పీ మండల అధ్యక్షులుగా సుదర్శన్ మాదిగ,ఎమ్ఎస్పీ అధికార ప్రతినిధిగా సింగారం దాసరి రాజు మాదిగనియామకాలు జరిగాయి.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ...మందా కృష్ణ మాదిగ ఆశీస్సులతో, రాజ్యాధికార సూచన మేరకు ఎమ్ఆర్పీఎస్ /ఎమ్ఎస్పీ శేరిలింగంపల్లి మండల కార్యక్రమాలను బలోపేతం చేస్తామని, మాదిగ రిజర్వేషన్ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐత రమేష్ మాదిగ, సింగ దాసరి,నరేష్ మాదిగ, రాజేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



# స్ఫూర్తి నిలయం లో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

**భక్తిశ్రద్ధలతో పూజలు**

**కోలాటాలతో అలరించిన మహిళలు, ఆడపడుచులు.**

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతి నిది టి రమేష్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఉషోదయ కాలనీ లోని స్ఫూర్తి నిలయంలో ఏడు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన గణేష్ ఉత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. స్ఫూర్తి నిలయం వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడికి ఏడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించారు. నిమజ్జన ఊరేగింపులో మహిళలు, ఆడపడుచులు నిర్వహించిన కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.నిమజ్జనానికి ముందు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులు కొబ్బరికాయలు, పూలు సమర్పించి మొక్కులు చెల్లించు కున్నారు. అనంతరం వినాయక విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి భక్తుల నామస్మరణల మధ్య ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. 'గణపతి బప్పా మోరియా' అంటూ భక్తులు చేసిన నినాదాలతో కాలనీలో భక్తి వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా మహిళలు, ఆడపడుచులు సంప్రదాయబద్ధంగా కోలాటాలు ఆడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. యువకులు, చిన్నారులు సైతం నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. గ్రామ పెద్దలు, కాలనీ వాసులు, ఉత్సవ





కమిటీ సభ్యులు సమన్వయంతో కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఏడు రోజుల పాటు గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిం చేందుకు సహకరించిన, కాలనీ వాసులకు ఉత్సవ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల సమిష్టి సహకారంతో ఉత్సవాలు సంతోషకరమైన వాతావర ణంలో ముగిశాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రేమ్ నగర్ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు, మహిళలు, ఆడపడుచులు, చిన్నారులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్నారి వినాయకుడికి ఘన వీడ్కోలు...

**6 వ వార్డ్ కౌన్సిలర్ పతివాడ పద్మ మార్కండేయులు ఆధ్వర్యంలో...**

**భక్తిశ్రద్ధల మధ్య గణనాధుడికి నిమజ్జనం...**

**నీలగిరి వార్త**

ఎర్రమిల్లి వారి వీధిలో గంటాలమ్మ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా ముగిశాయి. వినాయక చవితి సందర్భంగా ప్రతిష్ఠించిన శ్రీ గణనాథుడికి ప్రత్యేక పూజలు, అర్చనలు, భజనలు నిర్వహించిన అనంతరం ఆదివారం నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా చేపట్టారు. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణపతికి మహామంగళహారతి, పుష్పార్చన, ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం ప్రత్యేకంగా అలంకరించిన వినాయక విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి భక్తుల జయజయధ్వానాల మధ్య నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ పతివాడ పద్మ మార్కండేయులు మాట్లాడుతూ, గణపతి నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. గణనాథుని అనుగ్రహంతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.



# ప్రేమ్ నగర్ కాలనీలో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

**ఏడు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు..!**

**కోలాటాలతో అలరించిన మహిళలు, ఆడపడుచులు.**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతి నిది నవాబ్ పేట్ మండలం**

నవాబుపేట్ మండలంలోని అక్నాపూర్ గ్రామంలో గల ప్రేమ్ నగర్ కాలనీలో ఏడు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన గణేష్ ఉత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ప్రేమ్ నగర్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడికి ఏడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించారు. నిమజ్జన ఊరేగింపులో మహిళలు, ఆడపడుచులు నిర్వహించిన కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నిమజ్జనానికి ముందు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులు కొబ్బరికాయలు, పూలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వినాయక విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి భక్తుల నామస్మరణల మధ్య ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. 'గణపతి బప్పా మోరియా' అంటూ భక్తులు చేసిన నినాదాలతో కాలనీలో భక్తి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మహిళలు, ఆడపడుచులు సంప్రదాయబద్ధంగా కోలాటాలు ఆడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. యువకులు, చిన్నారులు సైతం నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. గ్రామ పెద్దలు, కాలనీ వాసులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది. ఏడు రోజుల పాటు గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన గ్రామస్థులకు, కాలనీ వాసులకు ఉత్సవ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల సమిష్టి సహకారంతో ఉత్సవాలు సంతోషకరమైన వాతావరణంలో ముగిశాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రేమ్ నగర్ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు, మహిళలు, ఆడపడుచులు, చిన్నారులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాన్ని ప్రారంభించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

సొంతింటి కలని సహకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాల యాదయ్య అన్నారు నవాబుపేట్ మండలంలోని నాగిరెడ్డి పల్లి గ్రామంలో స్వరూప మహేందర్ ఇందిరమ్మ ఇండ్లు పూర్తి కావడంతో నిర్వహించిన గృహప్రవేశంలో ఈ కార్యక్రమానికి ఆయన హాజరై నూతన గృహాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి ఇంటి కళ సహకారం అవుతుందన్నారు ఇల్లు నిర్మాణం పూర్తి కావడంతో లబ్ధిదారులు నూతన గృహప్రవేశంలోకి అడుగుపెట్టడం ఎంతో సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు గ్రామం లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణి చేశారు పేదల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుంది అని అయన అన్నారు ఈ కార్యక్రమంలో. మార్కెట్ కమిటీ చైర్మన్ గీతా సింగ్ రాథోడ్, పిఎసిఎస్ చైర్మన్ పోలీస్ రాంరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు కందాడ నాగిరెడ్డి, మండల అధికారులు హౌసింగ్ ఏఈ,సర్పంచులు. నాగిరెడ్డిపల్లి సర్పంచ్. చంద్ర శేఖర్, అత్తాపూర్ సర్పంచ్, సంతోష్ రెడ్డి, పత్రాజ్ పల్లి సర్పంచ్ జగన్ రెడ్డి,ఉపసర్పంచ్ ధీరథరెడ్డి, మాజీ ఎంపీటీసీ, పరమేశ్వర్,నాయకులు మాణిక్యం, యాదవ రెడ్డి.,అధికారులు నాయకులు గ్రామస్తులు యువత పాల్గొన్నారు



# సీఎంఆర్ఎఫ్ ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన భీమ్ భరత్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ఆది వారం రోజున లితెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రిలి సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ది దారులకి లిచేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్‌లి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయం పేదల వరం అని తెలిపారు . వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మొయినాబాద్ మండలం అధ్యక్షులు సత్య నారాయణ , రంగా రెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ ఎండి ఏజాజ్ , లేబర్ సెల్ నాయకులు శంకర్ గౌడ్ , బిక్షపతి , ఎల్లకొండ శ్రీనివాస్ రెడ్డి , దోబీపేట్ శంకర్ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# దౌల్తాబాద్ మండల దివ్యాంగుల అధ్యక్షులుగా. నందరం రాయప్ప

**వికారాబాద్ జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు. పోతురాజు సుధీర్ చేతుల మీదుగా వినతిపత్రం అందజేత**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లాలోని దౌల్తాబాద్ మండల అధ్యక్షునిగా నందారం రాయప్ప నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షుడి. చేతుల మీదుగా పోతురాజు సుధీర్ ఆధ్వర్యంలో నియామక పత్రం అందించడం జరిగింది. దౌల్తాబాద్ మండల అధ్యక్షులుగా మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరంల అవుతున్న ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం వికలాంగులకు ఇచ్చిన హామీలను ఏవో ఒకటి నెరవేర్చలేరు వారు వెంటనే 6000 పింఛన్ పెంచాలని అర్హులైన వికలాంగుల అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డబల్ బెడ్ రూమ్ లో కేటాయించాలని అదేవిధంగా నాలుగు శాతం రిజర్వేషన్ అమలు కావాలని 2016వికలాంగుల చట్టం కచ్చితంగా అమలు కావాలని ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని బ్యాంక్ లాంగ్ ఉద్యోగాలు భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ యొక్క అవకాశం నాకు ఇచ్చినందుకు దౌర్తాబాద్ మండల వికలాంగులందరికీ మరి జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్ మరి మిగతా సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న . ఉపాధ్యక్షులు. యమ్. రమేష్, కార్యదర్శి అశోక్, సహాయ కార్యదర్శి ఎన్ సాయప్ప, ప్రధాన కార్యదర్శి పి సాయిలు, ప్రధాన సలహాదారు డి పాండు, కోశాధికారి హనుమంతు, చుక్కయ్య, గణేష్, వెంకటేశం, దస్తయ్య, కలకత్తా చంద్రప్ప వెంకటేష్ మల్లికార్జున నర్సింలు. స్వామి తేజ మణికప్ప మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు



# పీజేఆర్ స్టేడియంలో 70వ ఎస్‌జీఎఫ్ క్రీడల్లో విజేతలకు రామప్రభుచే బహుమతుల ప్రదానం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

పాఠశాల స్థాయి జోనల్ క్రీడోత్సవాలు పీజేఆర్ స్టేడియంలో ఘనంగా ముగిశాయి. గత నాలుగు రోజులుగా నిర్వహించిన 70వ ఎస్‌జీ ఎఫ్ క్రీడా పోటీల్లో వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులకు బహుమతుల ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో బహుమతులను అట్టేపల్లి రామప్రభు స్పాన్సర్ చేశారు. ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ, క్రీడలు కేవలం శారీరక దారుఢ్యానికే కాకుండా విద్యార్థుల మానసిక ఎదుగుదలకు, ఆత్మవిశ్వాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించడంలో తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని రామప్రభు తెలిపారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, ఓటమిని కూడా క్రీడాస్ఫూర్తితో స్వీకరించి, ఎక్కడ తప్పిదం జరిగిందో తెలుసుకుని తదుపరి పోటీల్లో విజయాన్ని సాధించేలా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిద్ధనబోయిన పురుషోత్తం యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు, క్రీడలను సమతుల్యంగా కొనసాగిస్తూ తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని అన్నారు. విద్యార్థుల అభివృద్ధిలో ఉపాధ్యాయుల సూచనలు ఎంతో విలువైనవని, వారి మార్గదర్శకత్వాన్ని గౌరవించి పాటించాలని సూచించారు. అనంతరం వివిధ క్రీడా విభాగాల్లో విజయం సాధించిన విద్యార్థులు, జట్లకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిద్ధనబోయిన పురుషోత్తం యాదవ్, అట్టేపల్లి శ్రీరాములు, అట్టేపల్లి పురుషోత్తం, నాగిశెట్టి వినీత్, సయ్యద్ ముజీబ్, మొహమ్మద్ సమీర్, శేఖర్, ప్రశాంత్, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ నిర్మల , పి ఇ డి లు జయపాల్ రెడ్డి, కేశవ్ రెడ్డి, మహిపాల్, మహేష్, వెంకట్, అమర్నాథ్ లతో పాటు ఆయా పాఠశాలల పి ఈ టిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.





# సుబ్రహ్మణ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేశుడు మండపం వద్ద ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం

**హయత్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబర్ 20):**

హయత్ నగర్ డివిజన్ కుంట్లూరు రోడ్ లోని సుబ్రహ్మణ్య నగర్ లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా 7వ,రోజైన ఆదివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సుబ్రమణ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు గణనాధునికి గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాల స్వీకరించి అన్నదాన కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు మాట్లాడుతూ మానవ సేవే మాధవసేవ అని అన్ని దానాల కన్నా అన్నదానం విన్నాను గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రజలంతా కలిసిమెలిసి భగవంతుని నామస్మరణతో జరుపుకోవాలని అన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గణనాధుని వేడుకున్నట్లు తెలిపారు. స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. సుబ్రమణ్యం నగర్ వెళ్లిపోయారు అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దాదాపు 1000 మందికి పైగా అన్నదానం చేస్తున్నామన్నారు . ఈ అన్నదాన కార్యక్రమంలో స్థానికులే కాకుండా పరిసర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు . ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు పి. గోపాలరావు ,ప్రెసిడెంట్ ఏ బాస్కర్, వైస్ ప్రెసిడెంట్ టి రాములు గౌడ్ ,జనరల్ సెక్రెటరీ సిహెచ్ కృష్ణ గౌడ్, జాయింట్ సెక్రెటరీ కృష్ణయ్య, రమేష్ కుమార్, ట్రెజరర్ కే రేవతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్ నాగయ్య, బి సుదర్శన్ రెడ్డి, కల్చరల్ సెక్రెటరీ కిషోర్ కుమార్, అడ్వైజర్ జి వెంకటేశ్వర్ రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కే సూర్యనారాయణ, బి చలపతిరావు, డివి రాంప్రసాద్, అచ్చయ్య, ఎల్ శంకర్ నాయక్, ఆర్ రమేష్ నాయక్, వి రామ్ రెడ్డి, వి శేఖర్, ఎస్ దుర్గారావు, వై కనకదుర్గ ,,శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం కమిటీ సభ్యులు గౌరవ అధ్యక్షులు సైదిరెడ్డి చైర్మన్ కే సుబ్బారావు, వైస్ చైర్మన్ పి మాధవి, ట్రెజరర్ బి మానస, లిఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌లి డి సావిత్రి, సునీత ,పి రాధ, జి అనిత, బి అనురాధ, మంగమ్మ, కే పార్వతీ,తదితరులు కార్యక్రమం లో పాల్గొన్నారు.




# ఘనంగా కుంకుమార్చన వినాయక మండపాల్లో భక్తుల సందడి

బి హెచ్ ఇ ఎల్ నీలగిరి వార్త ..

వినాయక చవితి సందర్భంగా బి హెచ్ ఇ ఎల్, టౌన్ షిప్ లోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలు భక్తులతో సందడిగా మారాయి. ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో భక్తులు గణనాథుడిని దర్శించుకుని పూజలు నిర్వహిస్తున్నారు. నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. పోలీస్ లైన్ లో ఏర్పాటు చేసిన మండపంలో మహిళలు కుంకుమార్చన పూజ నిర్వహించారు. మహిళలు, పెద్దలు పూజల్లో పాల్గొంటున్నారు. పిల్లలకు మ్యూజికల్ చైర్స్, డ్యాన్స్, సింగింగ్ వంటి పాటలు నిర్వహిస్తున్నారు. నిత్యం పంతుళ్లు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించగా, మహిళలు ఆటపాటలతో అలరిస్తున్నారు. బిజెపి నేత కంజర్ల కృష్ణ మూర్తి చారి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## రాజమహేంద్రవరంలో వైభవంగా సరస్వతీ పూజ

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

రాజమహేంద్రవరంలోని షెల్టన్ హోటల్ సమీపంలో ఉన్న వరసిద్ధి వినాయక స్వామివారి మండపం వద్ద సరస్వతీ పూజా కార్యక్రమం వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగింది. కొవ్వూరు నియోజకవర్గం చాగల్లు మండలం మార్కొండపాడు జనసేన గ్రామ నాయకులు బోడెం వెంకట సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో ఈ పూజా మహోత్సవాన్ని నిర్వహించారు.
ఈ పూజా కార్యక్రమంలో వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల దివ్య నాదాల నడుమ పూజ శాస్త్రోక్తంగా సాగింది. ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, చదువుల తల్లి సరస్వతి దేవి అనుగ్రహంతో సర్వాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల గణపతి నామస్మరణలు మారుమోగాయి. స్వామివారికి విశేష అభిషేకాలు, దేవికి అర్చనలు నిర్వహించిన అనంతరం విచ్చేసిన భక్తులందరికీ తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మరియు స్థానిక పెద్దలు మాట్లాడుతూ... గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించడానికి, సమాజ శ్రేయస్సు కోరి ఇలాంటి పవిత్ర కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులకు జ్ఞానాన్ని, ప్రజలకు ప్రశాంతతను అందించే సరస్వతీ దేవి పూజలు ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో గ్రామాభ్యుదయానికి, సామరస్యానికి మరియు సామాజిక వికాసానికి తోడ్పడే ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని నిర్వాహకులు వెల్లడించారు.
.



## యువగళం టీమ్ సభ్యుడు గణపతికి పితృవియోగం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి



తాళ్లపూడి మండల యువగళం టీమ్ సభ్యులు, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు అన్నదేవరపేట గ్రామానికి చెందినకూచిపూడి గణపతి కుటుంబంలో విషాదం నెలకుంది. ఆయన తండ్రి కూచిపూడి సుబ్రహ్మణ్యం (73) శనివారం రాత్రి తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా వయోభారంతో బాధపడుతున్న ఆయన ఆరోగ్యం క్షీణించడంతో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సుబ్రహ్మణ్యం మృతి చెందిన వార్త తెలియగానే స్థానిక టీడీపీ నాయకులు కొఠారు వెంకట్రావు, కాకర్ల సత్యేంద్రలు సుబ్రహ్మణ్యం మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.
, సుబ్రహ్మణ్యం ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు సంతాపాన్ని తెలియజేశారు

## ఓ బొజ్జ గణపయ్య.. నీ ఆశీస్సులు అందించయ్యా..

నీలగిరి వార్త ప్రతినిధి

ఓ గణపయ్య భక్తులకు నీ ఆశీస్సులు అందించయ్యా అంటూ రామకృష్ణాపురంలో ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరుడి వద్ద కంకణాల రాంబాబు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనేక రోజులు పాటు పూజలు అందుకున్న గణపయ్యను ఆదివారం నిమజ్జన కార్యక్రమంలో భాగంగా రాంబాబు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా గ్రామస్తుల సహాయ సహకారాలతో యువత ప్రోత్సాహంతో వినాయక చవితికి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేండగ ఉత్సవాలను ముగింపు చేస్తామన్నారు. ప్రతి సంవత్సరం యువత గ్రామస్తుల సహకారంతో ఇలానే వినాయక చవితి ఉత్సవాలతో పాటు,దసరా పండుగకు అమ్మవారి ఉత్సవాలను కూడా నిర్వహిస్తున్నామని రానున్న రోజులలో మరింత ఘనంగా పూజలు నిర్వహిస్తామని చెప్పారు.



## గోదావరి తీరాన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మిస్సింగ్



కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండలం బల్లిపాడు గ్రామానికి చెందిన పెండ్యాల జ్యోతి స్వరూప్ కుమార్ (21)అనే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అనుమానాస్పద స్థితిలో కనబడకుండా పోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్న స్వరూప్ కుమార్ శనివారం సాయంత్రం వేగేశ్వరపురంలో ఉన్న తన స్నేహితుడిని కలిసి వస్తానని ఇంట్లో చెప్పి బయటకు వచ్చాడు. బల్లిపాడు గోదావరి రేవు వద్ద కొద్దిసేపు సమయం గడిపిన అతడు, గోదావరి నదికి సంబంధించిన అందమైన దృశ్యాలను వీడియో తీసి, మంచి పాటను జత చేసి తన వాట్సాప్ స్టేటస్‌గా పెట్టాడు. ఆ స్టేటస్‌ను అతడి స్నేహితులు కూడా చూశారు. అయితే, ఆ తర్వాత కొంతసేపటికే స్వరూప్ ఎక్కడున్నాడో తెలియకపోవడం, ఫోన్ చేసినా స్పందించకపోవడంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న తాళ్లపూడి ఎస్సై రామకృష్ణ వెంటనే రంగంలోకి దిగి, స్వరూప్ చివరిగా ఉన్న గోదావరి నది తీరం నుంచే విచారణ ప్రారంభించారు. ఘటనా స్థలంలో పరిశీలించగా గోదావరి ఒడ్డున స్వరూప్ వేసుకున్న జోళ్ళు లభించగా, అతడి మొబైల్ ఫోన్ మరో సురక్షితమైన ప్రదేశంలో లభ్యమైంది. అయితే అక్కడ స్వరూప్ గానీ, అతడి స్నేహితులు గానీ లేకపోవడంతో పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అప్రమత్తమైన పోలీసులు, ఫైర్ సిబ్బందిని మరియు స్థానిక మత్స్యకారులనురప్పించి గోదావరి నదిలో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు.



గాలింపు చర్యలు కొనసాగుతున్నప్పటికీ స్వరూప్ ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. కనబడకుండా పోయిన పెండ్యాల జ్యోతి స్వరూప్ కుమార్ పెండ్యాల కుటుంబంలో రెండో కుమారుడు. వీరి పెద్ద కుమారుడు, కుమార్తె కూడా సాఫ్ట్‌వేర్ రంగాలోనే స్థిరపడ్డారు. చేతికి వచ్చిన కొడుకు ఇలా అకస్మాత్తుగా మాయమవ్వడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు తాళ్లపూడి పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో తీవ్రంగా దర్యాప్తు చేస్తున్నారు.

### కర్నూలు జిల్లా డిసిసి అధ్యక్షులు క్రాంతి కుమార్ నాయుడు ఆధ్వర్యంలో

## కాంగ్రెస్ పార్టీలో చేరిన రామచిలకల యువరాజ్..

మంత్రాలయం, సెప్టెంబర్ 20 నీలగిరి వార్త

మంత్రాలయం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి యువత చేరికలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మంత్రాలయం మండలానికి చెందిన రామచిలకల యువరాజ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కర్నూలు జిల్లా డీసీసీ అధ్యక్షుడు క్రాంతికుమార్ నాయుడు ఆధ్వర్యంలో పి.వి. మోహన్ సమక్షంలో యువరాజ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం పార్టీతో కలిసి పనిచేయాలనే ఉద్దేశంతో యువరాజ్ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. మంత్రాలయం మండలంలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. యువరాజ్ చేరికతో మంత్రాలయం మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు మరింత ఊపు లభిస్తుందని నాయకులు పేర్కొన్నారు. యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తూ, ప్రజలకు మరింత చేరువగా పార్టీని తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన రామచిలకల యువరాజ్‌కు నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని యువరాజ్ ఈ సందర్భంగా



వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర నియోజకవర్గానికి మహర్దశ..

### రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి...

నీలగిరి వార్త ప్రతినిధి

దేవరకద్ర నియోజకవర్గం నూతన రోడ్లతో మార్దశర రానుందని రాష్ట్ర రోడ్ల భవన శాఖ మంత్రి కోమటి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం దేవరకద్ర మండల కేంద్రంలోని రూ.134.98 కోట్లతో మీనుగోనిపల్లిలో హెచ్ ఏ ఎం రోడ్డు పనులకు, రూ.40 కోట్లతో ముచ్చింతలలో హై లెవెల్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన కురుమూర్తి ఘాట్ రోడ్డు పనుల పరిశీలన,రూ.48 కోట్లతో కౌకుంట్ల, మూసాపేట, మదనాపూర్ మండలాల్లో సమీకృత కార్యాలయ సముదాయాలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, కలెక్టర్ ఖుష్బూ గుప్తా దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యంతో అభివృద్ధి పనులు చేపడుతోందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. దేవరకద్ర మండలం మీనుగోనిపల్లి గ్రామంలో రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో రూ.134.98 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న హెచ్ ఏ ఎం రోడ్డు అభివృద్ధి పనులకు, కౌకుంట్ల మండలం ముచ్చింతల గ్రామంలో రూ.40 కోట్లతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి పనులకు రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం కురుమూర్తి ఘాట్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గంలో రహదారులు, ప్రభుత్వ కార్యాలయాలు, వైద్య, విద్యా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రూ.48 కోట్లతో మూడు మండల సమీకృత కార్యాలయ సముదాయాలు కౌకుంట్ల, మూసాపేట, మదనాపూర్ మండలాల్లో ఒక్కో మండల సమీకృత కార్యాలయ సముదాయాన్ని రూ.16 కోట్ల చొప్పున మొత్తం రూ.48 కోట్లతో నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. దసరా సందర్భంగా ఈ పనులకు శంకుస్థాపనలు చేపట్టనున్నట్లు ప్రకటించారు. దేవరకద్ర మున్సిపల్ కార్యాలయయంత్రి చెప్పారు. దానికి సంబంధించి ప్రత్యామ్నాయ స్థలం కోసం అవసరమైన ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్‌ను కోరారు. కురుమూర్తి ఘాట్ రోడ్డు పనులకు అనుమతులు కురుమూర్తి స్వామి దేవాలయానికి వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు నిర్మిస్తున్న. ఘాట్ రోడ్డు పనులను వేగంగా పూర్తి చేయడంతో పాటు భక్తుల సౌకర్యార్థం గెస్ట్‌హౌస్‌లను కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. దేవరకద్రకు ప్రత్యేక గుర్తింపు తీసుకురానున్న బ్రహ్మోస్ ప్రాజెక్టుదేవరకద్ర ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చే బ్రహ్మోస్ క్షిపణి తయారీ యూనిట్ ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం భూములు ఇస్తున్న రైతులకు ఎకరాకు రూ.20 లక్షల చొప్పున నష్టపరిహారంఅందిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా అవసరమైన చర్యలు చేపడతామన్నారు. దేవరకద్రలో రూ.100 కోట్లకు పైగా వ్యయంతో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం, కోర్టు భవనాలు, డిగ్రీ కళాశాల, మదనాపురం వద్ద రూ.6 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం తదితర అభివృద్ధి పనులు కొనసాగుతున్నట్లు మంత్రి వివరించారు. 25 వేల కోట్లతోపాలమూరు రంగా రెడ్డి ప్రాజెక్ట్ 90 శాతం పనులు పూర్తి చేసినట్లు గత పాలకులు చెప్పడం అబద్ధం అన్నారు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారనిపేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. తాగునీటిని పొదుపుగావినియోగించుకోవాలి: మంత్రి వాకిటి శ్రీహరి ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న కరవు పరిస్థితుల దృష్ట్యా తాగునీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. నీటి లభ్యత తగ్గిన నేపథ్యంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని, రైతులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. రైతు రుణమాఫీతో పాటు రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల చొప్పున ప్రభుత్వంఅందిస్తోందన్నారు కృష్ణా నదిలో నీటి లభ్యత తగ్గిందని, జూరాల నుంచి వచ్చే నీరు రామన్‌పాడు, కోయిల్‌సాగర్, మక్తల్, పాలమూరు, కొల్లాపూర్ ప్రాంతాలకు కీలకమని అన్నారు. రానున్న నెలల్లో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటిని పొదుపుగావినియోగించుకోవాలని రైతులు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఒక పంటకు ఇబ్బంది కలగడం బాధాకరమే అయినప్పటికీ, తాగునీటిని కాపాడుకోకపోతే రానున్న ఎనిమిది, తొమ్మిది నెలల్లో మనుషులతో పాటు పశువులు, పక్షులు, ఇతర జంతువులకు కూడా నీటి సమస్య ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. నీటి సమస్యపై రాజకీయాలకు తావివ్వకుండా అందరూ సంయమనంతో వ్యవహరించాలని కోరారు. రైతులు బాగుంటేనే సమాజం బాగుంటుందని, రైతులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం అకృత కార్యాలయ సముదాయాల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పేదలకు సన్నబియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. దేవరకన్నాయని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. అభివృద్ధి పనులకు మరింతరహదారులనసాగుతున్నట్లు తెలిపారు. మదనాపురం హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాన్ని రూ.6 కోట్లతో పూర్తి చేసి ప్రారంభించనున్నట్లు చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న పనులతో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్.పి. డి. జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, తాసిల్దార్ ఎండి హర్షద్, దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ దమయంతి, వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, కౌన్సిలర్ గోవిందు గుడిబండ సర్పంచ్ పాపన్న, ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# ఉత్సాహంగా నీరజ ఓరుగల్లు స్వరాల జల్లు.

## పాత కొత్త పాటలతో అలరింప చేసిన గాయకులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలో పాటలు పాడే గాయకులంతా ఒక వేదిక గా ఏర్పడి తమ పాటలతో అలరింపజేశారు. నీరజ ఓరుగల్లు స్వరాలజల్లు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు సీజన్ -27 పేరు తో వందలాదిమంది గాయకులు తమ పాత కొత్త పాటలతో గీతాలు ఆలపిస్తూ ఆనందాలు పంచుకున్నారు. కార్యక్రమ నిర్వాహకులు పుల్లఖండం నీరజ సారధ్యంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చినటువంటి కళాకారులు ఒక్కొక్కరు మూడు పాటల చొప్పున పాడి తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శింస్తూ ఆహుతులను ఆనందింప చేశారు. ఈ సందర్బంగా గాయకులందర్నీ నిర్వాహకులు సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా కళాకారులను ప్రోత్సహిస్తూ ఒక వేదిక మీద తమ ప్రదర్శనలు ఇచ్చే విధంగా నిరంతరం కృషి చేస్తున్న నీరజ ఓరుగల్లు స్వరాలు జల్లు నిర్వాహకులను గాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పుల్లఖండం నీరజ, సత్యనారాయణ, కార్యక్రమ అన్నదాత వల్లం రమేష్, ఏసిపి విజయ్ కుమార్, విల్సన్, హరినాధరావు, హరిప్రియ, పద్మజ, శ్రీకాంత్, కవిత మొదలైన గాయకులు పాల్గొన్నారు.




# ఏం కే సంఘం 23వ వార్షికోత్సవ సందర్భంగా సర్వసభ్య సమావేశం.

## సమావేశంలో 2026- 28 సంవత్సర కాలానికి కార్యవర్గం ఏకగ్రీవంగా సభ్యుల ఎన్నిక.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ కరీమాబాద్ వీ.ఖ సంఘం 23వ వార్షికోత్సవ కార్యక్రమం దసరా రోడ్ మున్నూరు కాపు సంఘం భవనంలో సర్వసభ్య సమావేశం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో 2024-2026 రెండు సంవత్సరాల కు సంబంధించిన జమ ఖర్చులు బ్యాలెన్స్ షీట్ చూసి సభ్యుల ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం జరిగింది. ఈ సమావేశంలో ప్రతి సభ్యునికి 25 వేల విలువ చేసే వెండి కాయిన్ వీ.ఖ సంఘం సభ్యులకు ఇవ్వడం జరిగింది2026- 2028 రెండు సంవత్సరాల కాలానికి నూతన కార్యవర్గశీను కమిటీని సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది.. అధ్యక్షులుగా తోట రమేష్. గౌరవ అధ్యక్షునిగా :బండి కుమారస్వామి. ఉపాధ్యక్షునిగా: శ్రీ బండి వీరన్న.. ప్రధాన కార్యదర్శిగా: లక్కాకుల శ్యామ్ గారిని సహాయ కార్యదర్శిగా: బొల్లం ప్రతాప్ కోశాధికారిగా:తోట సురేష్ సహాయ కోశాధికారిగా కొమ్మిని రాజేందర్ ఆర్గనైజర్లు.. బండి మోహన్ కోల చంద్రమౌళి పల్లం సురేష్ గార్లను కార్యవర్గ సభ్యులుగా.. పల్లం రాజు గజ్జల ఉపేందర్ బజ్జూరి వాసు. కస్తూరి వంశీ. గౌరవ ముఖ్య సలహాలు: వగిలిశెట్టి అనిల్ కుమార్. పల్లం రవి. కస్తూరి నాగరాజు. బండి సమ్మయ్య. ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో వీ.ఖసంఘం సభ్యులు అందరూ పాల్గొన్నారు.





# 21 వ డివిజన్ తారకరామా వీధిలో ఘనంగా. మహా అన్న ప్రసాద వితరణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

21వ డివిజన్ తారకరామ వీధి ఎల్బీనగర్, తారకరామ వీధిలో స్వర్ణ భారతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల సందర్భంగా మహా అన్నదాన ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విగ్రహ దాత పడాల శరత్ బాబు కుటుంబ సభ్యులు, కమిటీ బాధ్యులు ఆకెన వెంకటేశ్వర్లు, గాదె బిక్షపతి, ఆకెన రవి, గోరంటల రాజేష్, ఆకేన కిరణ్, బండారి నరేష్, గాజర్ల మధు, సర్వ సుధాకర్, లింగబత్తిని రాము, బొమ్మగాని సతీష్ గౌడ్, పెండం కార్తీక్, వనం ఏకాంతము, గాదె ప్రభాకర్, ఘంటసాల ప్రశాంత్, పరికిపండ్ల సిద్ధార్థ, ఈదునూరి కిరణ్ వేముల జయప్రకాష్ మహిళా భక్తులు పాల్గొన్నారు.



# శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన.

## కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్ పర్సన్ గుండు సుధారాణి ప్రభాకర్ దంపతులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం రోజున వరంగల్ నగరంలోని కాశిబుగ్గ చౌరస్తాలో కాశిబుగ్గ వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి వద్ద కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కూడా) చైర్ పర్సన్, మాజీ రాజ్యసభ సభ్యురాలు, జి డబ్ల్యు ఎం సి మాజీ మేయర్ గుండు సుధారాణి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం "ఓ సిటీ" క్లబ్ హౌస్, కాశిబుగ్గ పద్మ నగర్, మణికంఠ కాలనీ, రంగశాయిపేటలోని మేరవాడ శివాలయం, తెలంగాణ కాలనీ 2, ఎస్ఆర్ఆర్ తోట ప్రాంతాలలో ఏర్పాటు చేసిన శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలలో " గుండు సుధారాణి ప్రభాకర్" దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు.





# ఉచిత పోలీస్ ఉద్యోగ కోచింగ్ కోసం స్క్రీనింగ్ టెస్ట్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అందించనున్న ఉచిత కోచింగ్ కోసం ఆదివారం స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని 5 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన ఈ స్క్రీనింగ్ టెస్ట్‌కు 54.07 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు.పరీక్షా కేంద్రాలను డీసీపీలు పరిశీలించి, పరీక్ష నిర్వహణ తీరును పర్యవేక్షించారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షించారు.



# గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో సందర్భంగా తెలంగాణ కాలనీలో ప్రత్యేక పూజలు నిర్వహించిన.

## కాలనీల అధ్యక్షుడు కర్నె రవీందర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఆదివారం 42వ డివిజన్ తెలంగాణ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాలు భాగంగా ఆదివారం రోజున గణపతికి ప్రత్యేక పూజలు అనంతరం మహా అన్నదాన కార్యక్రమం జరగబడింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాలనీలా అధ్యక్షుడు కర్నే రవీందర్ తెలంగాణ కాలనీ అధ్యక్షుడు పెద్ది ఎల్లయ్య శ్రీనాథ్ మల్యాద్రి కమిటీ సభ్యులు శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



# జీలుగుమిల్లి మండలంలో ఘనంగా గణేష్ నిమజ్జనం

## తాటియాకులగూడెం ఎస్సీ కాలనీలో రూ.70 వేలు పలికిన లడ్డూ ప్రసాదం!

**నీలగిరి వార్త.**

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం ఎస్సీ కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం లడ్డూ ప్రసాదం వేలం నిర్వహించగా భక్తుల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. ఈ వేలంలో లడ్డూ రూ.70 వేల ధర పలికి భక్తుల చేత కైవసం చేసుకుంది. లడ్డూ వేలంలో గ్రామానికి చెందిన కడిమి సాయి, జాల వెంకటేశ్వరరావు, గంధం జయరాజు, గంధం పెద్ద వెంకటేశ్వరరావు, కోడెల్లి చిన్ని, కలపాల వెంకటేశ్వరరావు, నార్లపాటి పున్నయ్య పాల్గొని రూ.70 వేలకు లడ్డూను కైవసం చేసుకున్నారు. అనంతరం గ్రామంలో గణనాథుడిని భక్తిశ్రద్ధలతో కొలుస్తూ ప్రత్యేకంగా ఊరేగింపు నిర్వహించారు. డప్పులు, భక్తిగీతాలు, నినాదాలతో గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. చిన్నారులు, యువత, మహిళలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం గణనాథుడికి వీడ్కోలు పలుకుతూ నిమజ్జన కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా పూర్తి చేశారు.



# పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి

**నీలగిరి వార్త.**

ఈరోజు 272 డివిజన్ బొల్లారం పరిధిలోని ఓల్డ్ విలేజ్ కు చెందిన 50 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరిగింది.బాచుపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో యువకులకు లిజిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి పార్టీ కండువా కప్పి వారిని బీఆర్ఎస్ పార్టీలోకి సాధనంగా ఆహ్వానించారు.ఈ సందర్బంగా యువకులు గోవింద్,అనిల్,ధనుంజయ ,సాయికిరణ్ ,అఖిల్,శివ, మహేష్,రాహుల్,సిబప్రసాద్,చంటి,సీమా సాహు,సాయి,దీపు,వీరితో పాటు మరికొంతమంది బీఆర్ఎస్ పార్టీ లో చేరారు.ఈ కార్యక్రమం లో బొల్లారం మాజీ కౌన్సిలర్లు వి.హనుమంత్ రెడ్డి ,టి.సాయికిరణ్ రెడ్డి ,బీరప్ప యాదవ్ ,మన్నె సతీష్ ముదిరాజ్ ,వట్టిపల్లి శ్రీకాంత్ యాదవ్ ,మాజీ ఎంపీటీసీ అరూర్ రత్నం ,మాజీ వార్డు మెంబర్ క్రిష్ణ యాదవ్ ,బొల్లారం బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ ప్రెసిడెంట్ ఖాసీం ,బీఆర్ఎస్ పార్టీ బీసీ ప్రెసిడెంట్ శ్రీశైలం ,శ్రీనివాస్ రెడ్డి ,అశోక్ రెడ్డి ,ఎండీ తాహిర్ ,నరేందర్ ,సింహాచలం పాల్గొన్నారు....



# ప్రజలను సుభిక్షంగా చూడాలి

## కసిరెడ్డి మధులత

**నీలగిరి వార్త.**

నియోజకవర్గ ప్రజలను విగ్నేశ్వర స్వామివారు సుభిక్షంగా చూడాలని ద్వారక తిరుమల ట్రస్ట్ బోర్డు సభ్యులు కసిరెడ్డి మధులత , తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి దాసరి కృష్ణవేణి అన్నారు. పెంటపాడు మండలంలోని పెంటపాడు గ్రామంలో సింహ యూత్ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా చేశారు. ఈ సందర్భంగా మధులత, కృష్ణవేణి లు మాట్లాడుతూ స్వామివారి కృపా కటాక్షములు సింహ యూత్ కు మెండుగా ఉన్నాయని తెలిపారు. స్వామి వారి ఆశీస్సులతో గ్రామం అన్ని విధాల అభివృద్ధి సాధించాలని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు భగవంతుడు అండగా ఉంటున్నాడని కొనియాడారు. సీనియర్ పాత్రికేయులు అలమండ వెంకట నరసింహారావు మాట్లాడుతూ దళితవాడలో ఇంత ఘనంగా వినయక చవితి ఉత్సవాలను నిర్వహించడానికి గ్రామస్తుల సహకారం మెండుగా ఉందన్నారు. అన్ని పార్టీల నాయకులు తమకు పూర్తి సహకారం అందించడం వల్లే వినాయక చవితి ఉత్సవాలను 30 ఏళ్లగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సింహ యూత్ సభ్యులు బర్రె వంశీ, కొల్లి అంజి, అలమండ రణధీర్ సింహ, మారంపూడి అవినాష్, తారాడి బాలరాజు, పితాని కుమార్, కుందుల సాయి, షేక్ షరీఫ్, మేడపాటి దుర్గారెడ్డి, అలమండ యదు వీర సంగ్రామ సింహ, శశి కుమార్, పితాని కుమార్, బర్రె విజయచంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.



# వినాయక నిమజ్జనం రోజున ట్రై సిటి పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వినాయక నిమజ్జనం సందర్భంగా లేది: 23-09-2026 ఉదయం 10:00 గంటల నుండి తేది 25-09-2026 మధ్యాహ్నం 17:00 గంటల వరకు పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు ,వరంగల్, హన్మకొండ మరియు కాజీపేట ట్రై సిటి పరిధిలో వినాయక నిమజ్జనం సందర్భంగా నగరంలో శోభాయాత్ర నిర్వహించబడుతుంది. కావున నగరంలో పెద్ద స్థాయిలో నిమజ్జనానికి విగ్రహాలను తరలించే మార్గాల్లో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకుగాను ట్రై నీటి పరిధిలో వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు విదిస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐ.పి.ఎస్. వెల్లడించారు. ట్రాఫిక్ ఆంక్షలు లో భాగంగా తేదీ:23.09.2026 ఉదయం 10:00 గంటల నుండి తేదీ:25.09.2026 సాయంత్రం 17:00 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగుతాయి.

**భారీ వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు,**

1. ములుగు-భూపాలపల్లి వైపు నుండి వచ్చు బారీ వాహనములు హైదరాబాద్ కు వెళ్ళవలసినవి ఆరెపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డు నుండి వెళ్ళవలెను.
2. భూపాలపల్లి-పరకాల నుండి ఖమ్మం వెళ్ళవలసినవి ఆరేపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డు ఎక్కి కరుణాపురం-వెంకటాపురం-ఐనవోలు-పున్నేలు క్రాస్ రోడ్ వద్ద ఖమ్మం రోడ్ ఎక్కి వెళ్ళవలెను.
3. భూపాలపల్లి-పరకాల నుండి వచ్చు బారీ వాహనాలు నర్సంపేట వైపు వెళ్ళవలసినవి కొత్తపేట-రెడ్డిపాలెం-జాన్పరలు- గొర్రెకుంట నుండి వెళ్ళవలెను.
4. కరీంనగర్ నుండి ఖమ్మం వైపు వెళ్ళు భారీ వాహనాలు చింతగట్టు వద్ద ా== పైకి వెళ్లి ఖ-టర్న్ తీసుకొని కరుణాపురం-వెంకటపూర్- ఐనవోలు- పున్నేలు క్రాస్ రోడ్ వద్ద ఖమ్మం రోడ్కు ఎక్కి వెళ్ళవలెను.
5. ఖమ్మం నుండి కరీంనగర్-హైదరాబాద్ వైపు వెళ్ళు భారీ వాహనాలు పున్నేలు క్రాస్ రోడ్, ఐనవోలు ఆర్చ్-వెంకటపూర్- కరుణాపురం మీదుగా వెళ్ళవలెను.
6. హైదరాబాద్ నుండి ఖమ్మం వెళ్లు భారీ వాహనాలు కరుణాపురం- వెంకటపూర్- ఐనవోలు-పున్నేలు క్రాస్ రోడ్ నుండి ఖమ్మం వెళ్ళవలెను.
7. సిటి లోపలికి వచ్చు బారీ వాహనములు సిటి అవతల ఆపుకోవలెను. నిమజ్జన సమయంలో ఎలాంటి వాహనములు సిటి లోపలికి అనుమతించబడవు.
8. హైదరాబాద్ నుండి నర్సంపేట వైపు వెళ్లు భారీ వాహనాలు కరుణాపురం నుండి ా== మీదికి వచ్చి ఆరేపల్లి వద్ద వయా ఆత్మకూరు, కటాక్షపూర్, మల్లంపల్లి, మీదుగా నర్సంపేట వెళ్ళవలెను.
9. నర్సంపేట వైపు నుండి వరంగల్, హైదరాబాద్ వెళ్లు బారీ వాహనాలు వయా మల్లంపల్లి, కటాక్షపూర్ ఆత్మకూరు, ఆరెపల్లి - ా== మీదుగా వెళ్ళవలెను.

వరంగల్ నగరంలో తిరుగు అన్ని రకాల వాహనాలకు ట్రాపిక్ ఆంక్షలు

1. ములుగు మరియు పరకాల వైపు నుండి వచ్చే బస్సులు వయా పెద్దమ్మగడ్డ నుండి కెయుసి, సి.వి.పి. అంబేద్కర్ సెంటర్, ఏషియన్ శ్రీదేవి మాల్ మదుగా బస్టాండ్కు చేరుకోవాల్సి ఉంటుంది.
2. హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి ములుగు వైపు, కరీంనగర్ వైపు వెళ్ళు బస్సులు వయా ఏషియన్ శ్రీదేవి మాల్, అంబేద్కర్ సెంటర్, సి.పి.ఓ ద్వారా కెయుసి, జంక్షన్ మీదుగా వెళ్ళవలెను.
3. హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి నర్సంపేట, కొత్తగూడెం, భద్రాచలం, తొర్రూరు, ఖమ్మం వైపు వెళ్ళు బస్సులు వయా బాలసముద్రం, అదాలత్, హంటర్ రోడ్ మీదుగా వెళ్ళవలెను.
4. వరంగల్ బస్టాండ్ నుండి హన్మకొండ వైపు వచ్చు బస్సులు చింతల్ బ్రిడ్జి నుండి రంగశాయిపేట్ మీదుగా నాయుడు పెట్రోల్ పంప్ సెంటర్, ఉర్సుగుట్ట, అదాలత్, బాలసముద్రం రోడ్ మీదుగా హన్మకొండకు చేరుకోవాలి.
5. ఖాజీపేట నుండి వరంగల్ వైపు వెళ్ళవలసిన, కార్లు ఇతర చిన్న వాహనాలు ఫాతిమా జంక్షన్, వడ్డేపల్లి చర్చి, ఖ.ఖ.జ జంక్షన్, పెద్దమ్మగడ్డ, ములుగు రోడ్డు, వీ+వీ, జెమిని, పోతన జంక్షన్, అండర్ బ్రిడ్జి, హెడ్ పోస్టాఫీసు, వరంగల్ బస్టాండ్, వెంకట్రామ సర్కిల్ మీదుగా వెళ్ళవలెను.
6. వరంగల్ వైపు నుండి ఖాజిపేట వైపు వెళ్ళవలసిన, కార్లు మరియు ఇతర చిన్న వాహనాలు వెంకట్రామ్-వరంగల్ బస్టాండ్- హెడ్ పోస్టాఫీసు- అండర్ బ్రిడ్జి- పోతన జంక్షన్- జెమిని-వీ+వీ- ములుగు రోడ్డు-పెద్దమ్మగడ్డ- ఖ.ఖ.జ జంక్షన్- వడ్డిపల్లి చర్చి పాతిమా జంక్షన్ మీదుగా వెళ్ళవలెను.

వినాయక నిమజ్జన వాహనాలకు ట్రాపిక్ అంక్షలు:-

1. సిద్ధేశ్వర గుండములో నిమజ్జనం చేసిన తరువాత వాహనాలు శాయంపేట వైపు వెళ్ళ రోడ్డు ద్వారా వెళ్ళవలెను.
2. శాయంపేట వైపు నుండి వచ్చు వినాయక విగ్రహా వాహనాలు వయా హంటర్ రోడ్, అదాలత్, హన్మకొండ చౌరస్తా మీదుగా ప్రయాణించవలెను.
3. ఎక్సైజ్ కాలనీ, రెవెన్యూ కాలని మరియు వడ్డిపల్లి ప్రాంతాల నుండి వచ్చే వినాయక విగ్రహాలు అన్ని బంధం చెరువులో నిమజ్జనం చేయవలెను.
4. చిన్న వడ్డిపల్లి చెరువులో నిమజ్జనం చేసిన వాహనాలు ఎనుమాముల రోడ్ నుండి నర్సంపేట రోడ్ వైపునకు వెళ్ళవలెను.
5. నిమజ్జనం రోజున శోభా యాత్ర వెళ్ళే, మార్గములో నిమజ్జనం జరిగే ప్రదేశంలో వాహనాలు నిలుపరాదు ప్రజలు అందరూ ట్రాఫిక్ పోలీసులకు సహకరిచగలరు.

# విజయవంతంగా గణేష్ నిమజ్జనం

**మహాలక్ష్మి అమ్మవారి చెట్టు వద్ద ఏడు రోజుల పాటు పూజలందుకున్న గణనాథుడు**

**51 కేజీ ల లడ్డు దక్కించుకున్న విప్పే లక్ష్మి**

**నీలగిరి వార్త.**



బాపట్ల పట్టణంలోని రామకృష్ణాపురం ఒకటో వార్డులో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు .మహాలక్ష్మి అమ్మవారి చెట్టు వద్ద ప్రతిష్ఠిం చిన గణనాథుడు ఏడు రోజుల పాటు భక్తుల పూజలు అందుకున్నారు .ఉత్సవాల్లో భాగ ంగా ఆరో రోజు గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సుమారు 1,000 మందికి ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు.ఏడో రోజు ఆదివారం నిర్వహించిన లడ్డూ వేలంలో 51 కిలోల లడ్డూను 29000,విప్పే లక్ష్మి దక్కించుకు న్నారు .అనంతరం స్వామివారి ప్రసాదమైన 51 కిలోల లడ్డూను భక్తులకు పంపిణీ చేశారు .గణనాథుడిని రంగరంగ వైభవంగా ఊరే గించి నాగరా జు కాలువలో నిమజ్జనం చేశారు.ఈ నిమజ్జన కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు యువత,మహిళలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల సందడి,జై గణేష్ నినాదాలతో నిమజ్జన కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.స్వామివారి ప్రసాదమైన 51 కిలోల లడ్డూను భక్తులకు పంపిణీ చేశారు.గణనాథుడిని రంగరంగ వైభవంగా ఊరేగించి నాగరాజు కాలువలో నిమజ్జనం చేశారు.ఈ నిమజ్జన కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు యువత,మహిళలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల సందడి,జై గణేష్ నినాదాలతో నిమజ్జన కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.

# నందిగామలో అభివృద్ధితో పాటు వ్యాపార రంగానికి పెద్దపీట!

**నూతన వ్యాపారాలకు కూటమి ప్రభుత్వ హయాంలో సంపూర్ణ ప్రోత్సాహం: ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**నీలగిరి వార్త.**

ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు వాణిజ్య రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. స్థానిక ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే కాకుండా, కొత్త వ్యాపారాలు పుట్టుకొచ్చేలా అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు.నందిగామ పట్టణంలోని ప్రసిద్ధ శ్రీకరం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన 'కలశా ఫైన్ జ్యువెల్' నూతన షోరూమ్‌ను ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి పార్టీల నేతలతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె రిబ్బన్ కట్ చేసి, షోరూమ్ లోని ఆభరణాలను పరిశీలించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపార రంగ అభివృద్ధికి బాటలు: నందిగామ నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నామో, స్థానికంగా వ్యాపార, వాణిజ్య రంగాలు విస్తరించడానికి కూడా అంతే స్థాయిలో ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. పెట్టుబడులకు అనుకూల వాతావరణం : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు ముందుకు వచ్చి కొత్త సంస్థలను స్థాపించేందుకు అత్యంత సులువైన, అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తున్నామని పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాల పెంపు: స్థానికంగా ఇలాంటి పెద్ద షోరూమ్‌లు, వాణిజ్య సంస్థలు ఏర్పాటు కావడం వల్ల స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని, నిరుద్యోగ సమస్య తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు: నాణ్యమైన ఉత్పత్తులు, మెరుగైన సేవలు నేరుగా ప్రజలకు అందుబాటులోకి వస్తాయని, ఇది పట్టణ ఆర్థికాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. సమన్వయంతో ముందుకు: నందిగామ పట్టణాన్ని అన్ని రంగాల్లోనూ ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు అంతా సమన్వయంతో అడుగులు వేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు: ఈ ప్రారంభోత్సవ వేడుకలో కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రముఖులు, వ్యాపార వర్గాల ప్రతినిధులు మరియు 'కలశా ఫైన్ జ్యువెల్' షోరూమ్ నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన షోరూమ్ ప్రారంభం సందర్భంగా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేయగా, అతిథులు అందరూ షోరూమ్‌ను సందర్శించి






అభినందనలు తెలిపారు.

# దురధపాడు గణేష్ మండపం వద్ద విఘ్నేశ్వరుని దర్శించి, ఆశీర్వాదం అందుకున్న బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం

**నీలగిరి వార్త.**

అశ్వరావుపేట నియోజకవర్గం, దమ్మపేట మండలం దురధపాడు గ్రామంలో గ్రామస్థుల ఆహ్వానం మేరకు ఆదివారం నాడు బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం గారు గణేష్ మండపం వద్ద విఘ్నేశ్వరుని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులతో కలిసి దర్శనం చేసుకున్న అనంతరం ఆయన స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గణనాధుని దివ్య ఆశీర్వాదాలు సమస్త ప్రజానికం పైన ఉండి, పాడిపంటలతో సుఖసంతోషాలతో నిండుగా వర్ధిల్లాలని ఈ సందర్భంగా సోయం వీరభద్రం గారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యర్రా వసంతరావు, కాసాని నాగప్రసాద్, తుమ్మల లక్ష్మణరావు, యలమంచి రమణయ్య, నరుకుళ్ళ చెన్నారావు, తాటి రవికుమార్, పందు శివ, తాటి రాముడు, లక్కింసెట్టి శ్రీనివాసరావు, మల్లికార్జునరావు, అశ్వరావుపేట నియోజకవర్గ యువ రాజకీయ నాయకులు వాడే వీరస్వామి గార్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ బడి సత్తా చాటిన చంద్రంపాలెం విద్యార్థినులు

**నీలగిరి వార్త.**

:

అది ఒక సాధారణ జిల్లా పరిషత్ పాఠశాల. అక్కడి విద్యార్థులు అసాధారణ ప్రతిభతో దేశ రాజధాని వేదికపై తమ ప్రజ్ఞాపాటవాలతో అందరినీ అబ్బురపరిచారు. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకే పరిమితం అనుకున్న జాతీయ స్థాయి విజయాన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు సుసాధ్యం చేసి చూపారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చంద్రంపాలెం పాఠశాలకు చెందిన ఆణిముత్యాలు, చురుకైన విద్యార్థినులు కుమారి లెంక మౌనిక మరియు కుమారి అంపిల్లి అపర్ణ ఈ ఘనతను సాధించారు.దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన 'టైమ్స్ ఆఫ్ ఇండియా మరియు మిట్టల్ స్టీల్స్' సంయుక్తంగా నిర్వహించిన 'జాతీయ స్థాయి క్రిటికల్ థింకింగ్' (విమర్శనాత్మక ఆలోచన) పోటీలలో వీరిద్దరూ అద్భుత ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర స్థాయిలో వేలాది మందిని అధిగమించి, న్యూఢిల్లీలో జరిగిన జాతీయ ఫైనల్స్‌కు ఎంపికై, అక్కడ దేశం నలుమూలల నుండి వచ్చిన మేధావులైన విద్యార్థులతో పోటీపడి విజేతలుగా నిలిచారు.వారి అపార మేధస్సును, విశ్లేషణా శక్తిని, తార్కిక ఆలోచనా విధానాన్ని గుర్తించిన నిర్వాహకులు వారికి అత్యాధునిక స్మార్ట్ వాచెస్, ట్రోఫీ, ప్రశంసా పత్రాలను బహూకరించి ఘనంగా సత్కరించారు.ఈ అద్భుత విజయ వార్త తెలియగానే పాఠశాల ప్రాంగణం హర్షధ్వానాలతో మారుమోగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ములుగు వెంకటరావు విద్యార్థినులను మనసారా అభినందిస్తూ, ఇది కేవలం మౌనిక, అపర్ణల విజయం మాత్రమే కాదు, ప్రభుత్వ విద్యా వ్యవస్థ సత్తాకు నిదర్శనం. పట్టుదల, కృషి, గురువుల మార్గదర్శకత్వం ఉంటే ప్రభుత్వ బడి విద్యార్థులు కూడా ప్రపంచాన్ని జయించగలరు అనడానికి వీరే ప్రత్యక్ష సాక్ష్యం. వీరు మా పాఠశాలకే కాదు, యావత్ జిల్లాకే వజ్రాయుధాలు అని కొనియాడారు. పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు వారిని ఘనంగా అభినందించి, భవిష్యత్తులో మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. చంద్రంపాలెం గ్రామస్తులు సైతం ఈ చిన్నారుల ప్రతిభను వేనోళ్ల పొగుడుతున్నారు.







# పాలమూరు ప్రాజెక్టులకు పరుగులు...

**ఉద్దండపూర్, కరివెన పనులు వేగవంతం చేసి వచ్చే ఏడాదిలో కరివెన అందుబాటులోకి తెస్తాం..**

**ఉద్దండపూర్ భూసేకరణకు రూ.560 కోట్లు**

**దేవరకద్రలో రూ.183 కోట్లతో హెచ్ఏయం రోడ్లు**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.**

**నీలగిరి వార్త.**

పాలమూరు ప్రాంతానికి సాగునీరు అందించడమే లక్ష్యంగా పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపట్టిన ఉద్దండపూర్, కరివెన తదితర సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేస్తున్నామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. భూసేకరణ, కాలువల నిర్మాణం, కాంట్రాక్టర్ల బకాయిల చెల్లింపులు వంటి అంశాలను పరిష్కరిస్తూ ప్రాజెక్టులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.దేవరకద్ర నియోజకవర్గంలో ఆదివారం హెచ్ఏయం రోడ్డు, ముచ్చింతల బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.. మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డితో కలిసి కురుమూర్తి స్వామి దేవస్థానం ఘాట్ రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారూ.183 కోట్లతో హెచ్ఏయం రోడ్లు...దేవరకద్ర నియోజకవర్గంలో సుమారు రూ.183 ంగా ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.13 వేల కోలక్షలాది మంది భక్తులు వస్తున్నందున ఘాట్ రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేశామని తెలిపారు. పనులను త్వరగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఆర్‌అండ్‌బీ రోడ్ల అభివృద్ధికి సుమారు రూ.2,600 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. దేవరకద్రతో పాటు మక్తల్, వనపర్తి,



కొల్లాపూర్, అచ్చంపేట ప్రాంతాల్లో మంజూరైన రోడ్డు పనులను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.మండల కార్యాలయాలకు నిధులు.దేవరకద్ర నియోజకవర్గంలోని మూడు మండలాల్లో మండల సమీకృత కార్యాలయ సముదాయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు మంత్రి చెప్పారు. ఒక్కో సముదాయంలో పోలీస్‌స్టేషన్, తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలతో పాటు మహిళా సంఘాలకు అవసరమైన వసతచర్యలు తీసుకుంటామని చెప్పారు.జూరాల నీటిని కాపాడుకోవాలి..మంత్రి వాకిటి శ్రీహరి.ప్రస్తుత పరిస్థితుల్లో జూరాల ప్రాజెక్టు నీటిని పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీరు, పశువులు, ప్రజల అవసరాలకు నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో సాగునీరు అందించేందుకు ఇంకా పలు పనులు చేపట్టాల్సి ఉందన్నారు. జూరాల, శ్రీశైలం, నాగార్జునసాగర్ వంటి నీటి వనరులను భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త, ఎస్పీ డి.జానకి,అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఇతర అధికారులు,ఆయా మండలాల కాంగ్రెస్ ముఖ్యనాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## స్వప్నలోక్ లో ఘనంగా కుంకుమ పూజలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణం దేవునిపల్లిలోని స్వప్నలోక్ కాలనీలో గల శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో వినాయకుని నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రతిరోజు వినాయకుని వద్ద ఉదయం, సాయంత్రం ఘనంగా పూజలు నిర్వహిస్తున్నామని, భక్తులు ప్రత్యేక పూజలు చేసి ప్రసాదాన్ని సమర్పించి అనంతరం సాంస్కృతిక నృత్యాలు, భక్తి గీతాలు ఆలపిస్తున్నారని తెలిపారు. దీనిలో భాగంగా ప్రత్యేక పూజలు, అర్చనలు, హారతి వంటి తదితర పూజా కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, ఈ పూజలో పాల్గొన్న వారికి అష్ట ఆయురారోగ్యాలతో పాటు కోరుకున్న కోరికలు నెరవేరుతాయని, నవరాత్రులను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. వినాయకుని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఆదివారం కుంకుమ పూజలు, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత గంజి వెంకటేశం, స్వప్నలోక్ కాలనీ కార్యవర్గం, కాలనీవాసులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.




## ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 100 మంది మహిళలచే కుంకుమ పూజ నిర్వహణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని తక్కడు బాట్ల విద్యానగర్ కాలనీలో 28 వ వార్షికోత్సవ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అర్చకులు శరత్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుండి 100 మంది మహిళలచే కుంకుమ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు శరత్ శర్మ మాట్లాడారు ఫ్రెండ్స్ అసోసియేషన్ 28 వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం నుండి గణేష్ మండపం దగ్గర కుంకుమ పూజలు నిర్వహించడం జరిగిందని, ఈ పూజలో పాల్గొన్న వారికి అష్ట ఆయురారోగ్యాలతో మీరు కోరుకున్న కోరికలు నెరవేరుతాయనీ అన్నారు. అనంతరం పాత అంజయ్య, గజవాడ రవి, నంగునూరు శేఖర్, శశిరేఖ, సునీత,మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలోని తక్కడు బాట్ల విద్యానగర్ కాలనిలో గత 28 సంవత్సరాలుగా ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులమందరం కలిసి వినాయక పండుగని పురస్కరించుకొని కుంకుమ పూజ రోజు పలహారం , మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం సాంస్కృత కార్యక్రమాలు రాత్రి అన్నప్రసాదన్న వితరణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ప్రభాకర్ యాదవ్ ,పాత సుదర్శన్, విగ్రహ దాత పాత అంజయ్య లక్ష్మీ దంపతులు, అన్నదాత నంగునూరి నీరజ శేఖర్ దంపతులు, మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.





## ఓబీసి జాతీయ సదస్సులో జిల్లా బిసి నాయకులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

దేశవ్యాప్తంగా జరుగుతున్నటువంటి జనగణన లో కులగణన చేర్చాలని డిమాండ్ చేస్తూ బిసి కాలం చేర్చాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ లో టూరిజం ప్లాజా హోటల్ లో జరిగిన జాతీయ ఓబీసీ సధస్సుకు జిల్లా నుండి బిసి నాయకులు బయలుదేరి వెళ్లారు. అగ్రవర్ణాలకు ఈడబ్ల్యు ఎస్ రిజర్వేషన్ల కోసం 10 శాతం కేటాయించిన ప్రభుత్వం 60 శాతం వున్న బిసిలకు మొండిచేయి చూపిస్తున్న బిజెపి ప్రభుత్వానికి బిసి ల సత్తా చూపిస్తామని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడకపోతే రాబోయే రోజుల్లో ఢిల్లీ కేంద్రంగా రామ్ లీల మైదానంలో లక్ష మందితో నిరసన చేపడతామని జాతీయ సధస్సులో తీర్మానం చేశారు..ఈ కార్యక్రమం లో బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు సాప శివరాములు, ప్రధాన కార్యదర్శి కుంబాల లక్ష్మణ్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు బాజ లలిత, విద్యార్థి సంఘం ప్రధానకార్యదర్శి ఎస్. దయాకర్,నాగమణి,లింగం గౌడ్, రమ్య, ప్రసన్న,

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వి. హన్మంత్ రావ్,ఎంపీ సురేష్ శెట్కార్,బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్, జాతీయ అధ్యక్షులు బబన్ రావ్ తైవాడే ఇతర రాష్ట్రాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## వినాయక నవరాత్రుల అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్









**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కేంద్రంలోని 38 వ వార్డు లో ?వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వినాయకుడుకి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు వడ్డించారు.?ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ బొజ్జ గణపయ్య అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని, పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా మనసుకు ప్రశాంతత చేకూరుతుందని, భక్తిభావంతో పాటు సామాజిక దృక్పథంతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించుకోవడం ఐక్యతకి సూచనగా ఉంటుందని తెలిపారు.?ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చాట్ల రాజేశ్వర్, స్థానిక నాయకులు అమీర్, చెన్నం రమేష్, దామోదర్, సోహిల్, శ్రీకాంత్, వేణు, ప్రశాంత్, గణేష్, శేఖర్, నరేందర్, అనిల్, నర్సింలు , అక్షయ్, సుధీర్, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, వార్డు ప్రజలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

## హనుమాన్ నగర్ కాలనీలో భక్తిశ్రద్ధలతో అన్నప్రసాద వితరణ









## ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం నిర్వహించాలి: డీఎస్పీ ఎస్. మధుసూదన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో కామారెడ్డి డీఎస్పీ ఎస్. మధుసూదన్, కామారెడ్డి రూరల్ సీఐ శ్రీధర్, దేవునిపల్లి ఎస్‌హెచ్‌ఓ రంజిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఎస్. మధుసూదన్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీవాసులతో మాట్లాడి గణేష్ ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లపై వివరాలు తెలుసుకున్నారు. గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. నిబంధనల ప్రకారం డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని, సంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ డప్పులు, సంప్రదాయ వాయిద్యాలతోనే గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని డీఎస్పీ స్పష్టం చేశారు. దీనికి స్పందించిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసుల సూచనలను పాటిస్తూ భక్తి, బాధ్యత, భద్రతతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించుకుంటామని హామీ ఇచ్చారు. గణనాథుడి ఆశీస్సులు తీసుకోవడంతో పాటు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కాలనీవాసుల ఐకమత్యం, పోలీసులకు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిబంధనలకు లోబడి గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని, ప్రతి ఒక్కరూ భద్రతకు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

### గతంలో జరిగిన చోరీ కేసును వారం రోజుల్లో ఛేదించిన పోలీసులు

హనుమాన్ నగర్ కాలనీలో గతంలో జరిగిన చోరీ ఘటనలో నాలుగు తులాల బంగారం, పది తులాల వెండి చోరీకి గురయ్యాయి. ఈ ఘటనపై దేవునిపల్లి పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి నిందితులను గుర్తించి వారం రోజుల్లోనే చోరీ కేసును ఛేదించారు. చోరీకి గురైన నాలుగు తులాల బంగారం, పది తులాల వెండిని రికవరీ చేసి బాధితులకు అప్పగించారు. తమ కాలనీలో జరిగిన చోరీ కేసును కేవలం వారం రోజుల్లోనే ఛేదించి, చోరీ సొత్తును రికవరీ చేసి తమకు న్యాయం చేసినందుకు హనుమాన్ నగర్ కాలనీవాసులు పోలీసు అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డీఎస్పీ ఎస్. మధుసూదన్, సీఐ శ్రీధర్, ఎస్ఐ రంజిత్‌తో పాటు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ కాలనీవాసులు డీఎస్పీ ఎస్. మధుసూదన్, సీఐ శ్రీధర్, ఎస్ఐ రంజిత్‌లను ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో కూడా పోలీసులకు తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బొట్టు శీను, శంకర్, లక్ష్మారెడ్డి, గోపాల్‌రావు, సతీష్‌రెడ్డి, నారాయణరావు, నాగరాజు, సుదర్శన్, గంగాధర్ నాయక్, గోపాల్‌రావు, చిన్న శంకరప్ప, రాజమౌళి, గంగాధర్, సీతారాములు, రామకృష్ణయ్య తదితరులు, కాలనీవాసులు పాల్గొన్నారు.





# సమంత స్థానంలో?

సినిమాల్లో కథానాయికల మార్పు సాధారణమే. అయితే ఓ అంతర్జాతీయ ప్రాజెక్ట్‌లో ఓ నాయిక స్థానాన్ని మరొకరు భర్తీ చేయడం మాత్రం చాలా అరుదు. ఇప్పుడు అలాంటి మార్పే 'చెన్నై స్టోరీ' విషయంలో జరిగినట్లు తెలుస్తున్నది. ఈ ఇంటర్నేషనల్ ప్రాజెక్ట్‌లో తొలుత సమంతను కథానాయికగా ఎంపిక చేశారు. ప్రస్తుతం ఆమె ప్రెగ్నెన్సీ కారణంగా సినిమాలకు విరామం తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సమంత స్థానంలో శృతిహాసన్‌ను కథానాయికగా ఎంపిక చేశారని వార్తలు వినిపిస్తున్నాయి. బాఫ్టా అవార్డు విజేత, డౌన్‌టౌన్ అబ్బే వంటి సినిమాలతో అంతర్జాతీయ గుర్తింపు తెచ్చుకున్న ఫిలిప్‌జాన్ దర్శకత్వంలో 'చెన్నై స్టోరీ' తెరకెక్కుతున్నది. టిమెరి ఎన్ మురారి రచించిన 'ది అరెంజ్‌మెంట్స్ ఆఫ్ లవ్' నవల ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. చెన్నై, ఇంగ్లాడ్‌లోని వేల్స్ నేపథ్యంలో సాగే ఈ కథలో కథానాయిక ప్రైవేట్ డిటెక్టివ్ పాత్రలో కనిపించనుంది. అయితే ఈ సినిమా నుంచి సమంత తప్పుకున్న విషయాన్ని అధికారికంగా ధృవీకరించలేదు. అంతర్జాతీయ నటీనటులతో ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు.

## అందానికి అమ్మమ్మ చిట్కా

'ఛలో' సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టిన కన్నడ కస్తూరి రష్మిక మందన్న. ఈ ముద్దుగుమ్మ హీరో విజయ్ దేవరకొండను పెండ్లి చేసుకొని తెలంగాణ కోడలైంది. పుష్ప లాంటి బ్లాక్‌బస్టర్‌లో నటించిన రష్మిక తన భర్త విజయ్‌తో కలిసి 'రణబాలి'లో జతకట్టింది. ముచ్చటగా మూడోసారి దేవరకొండతో నటిస్తున్నా.. పెండ్లి తర్వాత ఈ జంట కలిసి చేస్తున్న మొదటి చిత్రం ఇదే కావడం విశేషం. ఈ సందర్భంగా ఈ బ్యూటీ పంచుకున్న కార్‌వాన్ కబుర్లివి..గర్భధారణ చిట్కాలు నేర్చుకోండిఇటీవల షూటింగ్‌లో గాయపడటంతో ఇంటికే పరిమితమయ్యాను. ఇన్నిరోజులు ఇంట్లో ఉండటం నా కెరీర్‌లోనే మొదటిసారి అనుకుంటా. షూటింగ్‌ల వల్ల నిత్యం ఒక చోటు నుంచి మరో చోటుకు వెళ్లే నాకు ఇదో కొత్త అనుభవం. పెండ్లయిన తర్వాత కూడా విజయ్, నేను మూడు నెలలపాటు ఒకరినొకరం చూసుకోలేదు. పెండ్లి తర్వాత ఇంట్లోవాళ్లతో గడిపే అవకాశం లభించినందుకు ఒకింత సంతోషంగా ఉంది.తాజా సినిమాలు చూడండిరణబాలితో పాటు 'మైసా'లో లీడ్ రోల్ చేస్తున్నాను. ఇందులో గోండు తెగకు చెందిన వారియర్‌లా కనిపిస్తాను. ఈ పాత్ర కోసం శారీరకంగా, మానసికంగా ఎంతో కఠిన శిక్షణ తీసుకున్నాను. ఇందులో నీటి అడుగున శ్వాస బిగబట్టి చేసే యాక్షన్ సీన్ చేశాను. ఆసియాలోనే ఈ తరహా సీన్ చేసిన తొలి ఫీమేల్ యాక్టర్ నేనే అనుకుంటా.దేవరకొండ కుటుంబంలో భాగమైనందుకు ఆనందంగా ఉంది. మా అత్త స్వీట్‌గా, పసిపాపలాగా అమాయకంగా ఉంటుందని నేను ముద్దుగా ఆమెను 'పాపా' అని పిలుస్తాను. విజయ్‌కు సీరియస్ డ్రామాలు, షోలంటే ఇష్టం. నాకేమో కొరియన్ డ్రామాలు అంటే పిచ్చి. ఇప్పుడు ఆయనకు కూడా కే-డ్రామాలు అలవాటు చేశాను.నా దృష్టిలో సక్సెస్ అంటే పర్‌ఫెక్ట్ ఇమేజ్ కాదు. ఎంత ఎదుగుతున్నా సరే మనం మనలా ఉంటూ ప్రేక్షకులతో నిజాయతీగా ఉండటమే. అలాంటి నిజాయతీని ఎప్పటికైనా ప్రేక్షకులు గుర్తిస్తారు.బిజీ షెడ్యూల్లో కాస్త తీరిక దొరికినప్పుడు స్కిన్, హెయిర్ కేర్ గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాను. గోరు వెచ్చని కొబ్బరి నూనెను ముఖానికి, తలకు పట్టించి చక్కగా మర్దనా చేసుకుంటా. ఏ మాయిశ్చరైజర్, హెయిర్ కండీషనర్ అవసరం లేదు. వీలు దొరికినప్పుడల్లా నేను ఇదే చేస్తా. ఇది మా అమ్మమ్మ, అమ్మ చెప్పిన చిట్కా

## ఎర్ర చీరలో కట్టిపడేస్తున్న అందం.. శోభిత ఫొటోలు వైరల్

### అడవి నేపథ్యంలో వైల్డ్ యాక్షన్‌తో సత్యదేవ్..

# 'సమవర్తి' టీజర్ రిలీజ్

వర్సటైల్ ట్యాలెంటెడ్ హీరో సత్యదేవ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న లేటెస్ట్ ఎకోలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ 'సమవర్తి'. అజయ్ నాగ్ వి. దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ తాజాగా అధికారిక టీజర్‌ను లాంచ్ చేశారు. విభిన్నమైన కథాంశంతో వస్తున్న ఈ టీజర్ ప్రస్తుతం సినీ వర్గాల్లో మరియు ప్రేక్షకులలో తీవ్ర చర్చనీయాంశమైంది.ప్రకృతికి, మానవులకు మధ్య నడిచే సంఘర్షణ, అడవుల అక్రమ నరికివేత, గిరిజనుల జీవన విధానం వంటి సరికొత్త పాయింట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. టీజర్ ఆరంభంలో వచ్చే వైవిధ్యమైన వాయిస్ ఓవర్ కథపై ఆసక్తిని కలిగిస్తుంది. ఇక ఈ చిత్రంలో 'మహాదేవ్' అనే వైల్డ్ అండ్ రగ్డ్ పాత్రలో సత్యదేవ్ కనిపించనున్నారు. ఆయన గెటప్, తెలంగాణ యాసలో చెప్పే పవర్‌ఫుల్ డైలాగులు, ముఖ్యంగా టీజర్ ముగింపులో వచ్చే "ఈసారి మిస్ అవ్వదు" అనే డైలాగ్ సినిమాపై హైప్‌ను తారాస్థాయికి చేర్చాయి.తెలంగాణ వార్తలుఅడవులు, ప్రత్యేకమైన లొకేషన్లలో అత్యంత సహజసిద్ధంగా తెరకెక్కించిన విజువల్స్ ఈ సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. చివరిలో చూపించిన పులి ఎంట్రీ సీన్ మరింత ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ఇందులో దిలీష్ పోతన్, రాజీవ్ కనకాల, గానవి లక్ష్మణ్, రవీంద్ర విజయ్, మోహన్ భగత్ వంటి ప్రముఖ తారాగణం నటిస్తోంది. సింజిత్ యర్రమిల్లి సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని రుద్ర పిక్చర్స్ మరియు పంచభూత ప్రొడక్షన్స్ సంస్థలు అత్యున్నత నిర్మాణ విలువలతో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్-ఇండియా స్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది.







# ఓటీటీలోకి ఎం.ఎస్. రాజు క్రేజీ థ్రిల్లర్ 'అగధ'.. స్ట్రీమింగ్ డేట్ ఫిక్స్!

ప్రముఖ దర్శకుడు ఎం.ఎస్. రాజు తెరకెక్కించిన తాజా సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రం 'అగధ'. కామాక్షి భాస్కర్ల, శ్రవణ్ రెడ్డి, ఉల్కా గుప్తా తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా ఆగస్ట్ 14వ తేదీన థియేటర్లలోకి వచ్చి ప్రేక్షకులను పలకరించింది. అయితే, విడుదలకు ముందు భారీ అంచనాలు క్రియేట్ చేసినప్పటికీ, బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోయింది. సినిమాలోని కాన్సెప్ట్ కొత్తగా ఉన్నప్పటికీ, సాధారణ ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో కాస్త వెనుకబడిపోయింది. ఈ నేపథ్యంలో, థియేటర్లలో మెంజీ5 వేదికగా స్ట్రీమింగ్ కానుంది. మరి థియేట్రికల్ రన్‌లో విఫలమైన ఈ సినిమా, డిజిటల్ ఆడియన్స్‌ను ఏ విధంగా అలరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ చిత్రంలో జోవికా విజయ్‌కుమార్, షిజు, రోషన్ బషీర్, శ్రేయ రాణి రెడ్డి తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. రాకేష్ వెంకటాపురం ఈ సినిమాకు సంగీతం అందించడమే కాకుండా పాటలను కూడా సమకూర్చారు. 'అగధ' అనే పదానికి లోతైన అంశం లేదా శూన్యం అని అర్థం. కంటికి కనిపించని దైవిక శక్తులు మరియు దెయ్యం లాంటి దుష్ట శక్తుల మధ్య జరిగే పవర్‌ఫుల్ పోరాటమే ఈ చిత్ర ప్రధాన కథాంశం. దేవుడికి వ్యతిరేకంగా పనిచేసే ఓ శక్తివంతమైన దుష్ట శక్తినే ఈ సినిమాలో 'అగధ'గా అత్యంత ఉత్కంఠభరితంగా చూపించారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.